సాక్షి 24|7

పశ్చిమగోదావరి

ఆదివారం 27-8-2017

మన 'కేశా'గారం పరిస్థితి

మొత్తం పరిశ్రమలు	20
ఎగుమతుల్లో మన వాటా	75%
కార్మికుల సంఖ్య	25,000



దీని సిగ దరగ

వెంట్రుకతో వెయ్యి కోట్లు

- ఇదీ కేశ పరిశ్రమ
- ఏడాది టర్నోవర్
- జిల్లా నుంచి
- తలనీలాల ఎగుమతి
- విదేశాల్లో మంచి డిమాండ్
- ఇంటింటికీ తిరిగి జుట్టు సేకరణ
- గ్రేడింగ్ తర్వాత ఎగుమతి

వెంట్రుక వేస్తే కొండ వస్తుందో రాదో తెలీదు గానీ.. రూ.వెయ్యి కోట్లు మాత్రం వస్తున్నాయి. ఇది నిజం. తలనీలాల పరిశ్రమ లకు మన జిల్లా పెట్టింది పేరు. ఎగుమతుల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది.

11లో



జుట్టును గ్రేడింగ్ చేస్తున్న కార్మికులు

జల్లేరు.. కన్నీరు

- అందని పరిహారం
- నిర్వాసితుల నిరీక్షణ
- సర్కారు వివక్ష
- అవార్డు పాసై మూడేళ్లయినా.. దక్కని వైనం
- అవినీతికి గేట్లు తెరిచిన అధికారులు !
- గిరిజనుల ఆందోళన



జల్లేరు ముంపు ప్రాంతం

సాక్షి ప్రతినిధి, ఏలూరు : సర్కారు నిర్లక్ష్యం వల్ల జల్లేరు నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారు. భూసేకరణ అవార్డు పాసై మూడేళ్లు గడిచినా ఇప్పటి వరకూ పరిహారం అందకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం వచ్చే అంశాలపై దృష్టి పెట్టిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గాలికి వదిలేయడంపై మండిపడుతున్నారు.

అసలేం జరిగిందంటే.. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా

మిగతా 2వ పేజీలో



టెర్రర్ హైవే

రహదారి భద్రతపై సర్వే

వివరాలు 3లో



మన్నోహరా..!

సెల్ఫీ విత్ గణేష్

'సాక్షి' లక్కీడిప్‌కు విశేష స్పందన

8,9లో

గంజాయి అక్రమ రవాణా అరికట్టండి

ఏలూరు (సెంట్రల్): గంజాయి అక్రమ రవాణా అరికట్టడంలో జిల్లా పోలీసు యంత్రాగం విఫలమైందని డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జి.శివకుమార్ అన్నారు. స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి వినియోగానికి విద్యార్థులు, యువత బానిసలవుతున్నారని, జిల్లాలో అనేక సందర్భాల్లో గంజాయి అక్రమ రవాణదారులు పట్టుబడినా పోలీసు యంత్రాంగం అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టలేకపోతోందని ఆరోపించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కె.సుధీర్, నాగరాజు పాల్గొన్నారు.

జల్లేరు.. కన్నీరు

మొదటి పేజీ తరువాయి

జల్లేరు జలాశయాన్ని విస్తరించాలని సర్కారు నిర్ణయించింది. దీనివల్ల జీలుగుమిల్లి మండలం జిల్లెళ్లగూడెం, తాటిరామన్నగూడెం, బొత్తప్పగూడెం, పి.నారాయణపురం, పాకలగూడెం గ్రామాలు ముంపునకు గురవనున్నాయి. సుమారు 15 వందల ఎకరాల భూమి నీటిపాలుకానుంది. దీంతో రెండున్నర ఎకరాల భూమి ఉన్న గిరిజనులకు భూమికి భూమి, ఇంకా పైన ఉన్న వారికి ఎకరానికి రూ.ఏడు లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గిరిజనేతర రైతులకు పూర్తిగా పరిహారం మాత్రమే ఇస్తామని ప్రకటించింది. దీనికోసం అవార్డు విచారణ పూర్తయి మూడేళ్లు అవుతున్నా పరిహారం మాత్రం రైతులకు అందలేదు. పైగా భూమికి భూమి, పునరావాసం ఎక్కడ ఇస్తారన్నది ఇప్పటి వరకూ ఖరారు చేయలేదు.

సామర్థ్యం పెంపుతో నష్టం అపారం

జల్లేరు రిజర్వాయర్ సామర్థ్యం ఎనిమిది టీఎంసీల నుంచి 20 టీఎంసీలకు పెంచడంతో ఈ ప్రాంతం అంతా ముంపునకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. జీలుగుమిల్లి మండలంలోని తాటిరామన్నగూడెం, జిల్లేళ్లగూడెం, పాకలగూడెం, బోత్తప్పగూడెం, పి.నారాయణపురం, బుట్టాయగూడెం మండలం బెడదనూరు నీటిలో మునిగిపోనున్నాయి. ఎనిమిది టీఎంసీల సామర్థ్యం ప్రకారం విస్తరిస్తే అధికారిక లెక్కల ప్రకారం ఏడు గ్రామాలు, సుమారు అయిదు వేల మందికిపైగా ప్రత్యక్షంగా పరోక్షంగా నష్టపోతారు. 20 టీఎంసీలకు పెంచితే ఈ సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. 20 టీఎంసీలకు పెంచాలని నిర్ణయించినా.. ముంపు గ్రామాలు, నిర్వాసితుల గుర్తింపు చేయకుండానే, అవార్డు విచారణ పూర్తయిపోయింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని అడిగినా సర్కారు స్పందించడం లేదు. పోలవరం నిర్వాసితులకు ఇచ్చే పరిహారమూ ఇవ్వడం లేదు. ఆర్ అండ్ ఆర్ విషయంలోనూ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, పోలవరానికి ఒకలా, జల్లేరుకు మరోలా అధికారులు నిర్ణయం తీసుకున్నారని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు.

పట్టా భూముల పరిస్థితేమిటీ?

జిల్లేళ్లగూడెం, బొత్తప్పగూడెం, తాటి రామన్నగూడెం గ్రామాలు అడవిని ఆనుకుని ఉన్నాయి. ఈ అడవిలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కలెక్టర్ జయలక్ష్మి పట్టాలు ఇచ్చారు. ఇప్పుడు ఆ పోడు భూములన్నీ ముంపులో ఉన్నాయి. అయితే ఆ భూములను భూసేకరణలో చూపించలేదు. దీంతో ఈ భూములను నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులకు అన్యాయం జరుగుతోంది.

డబ్బులిస్తేనే!

ప్రాజెక్టుల భూసేకరణ సిబ్బందికి కాసుల వర్షం కురిపిస్తోంది. పరిహారం ఇవ్వడానికీ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అవార్డు పాసై మూడేళ్లు అయినా డబ్బుల కోసం కార్యాలయం చుట్టూ రైతులు తిరుగుతుండటంతో వీరి అవసరాలను ఆసరాగా తీసుకుని సిబ్బంది అవినీతికి గేట్లు తెరిచారు. ఎకరానికి రూ.లక్ష ఇస్తేనే పరిహారం మంజూరవుతున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. వచ్చేదే రూ. ఏడు లక్షలయితే రూ.లక్ష లంచం ఇవ్వలేక అనేక మంది రైతులు పరిహారం క్లెయిమ్‌కు ముందుకు రావడంలేదు. లంచం ఇవ్వని రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. మేనెలలో కొరసా బుచ్చిరాజు అనే వ్యక్తి స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ చెప్పిన వ్యక్తికి రాజమండ్రిలో లంచం ఇస్తుండగా.. విశ్వసనీయ సమాచారం మేరకు ఏసీబీ అధికారులు దాడి చేసి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌ను పట్టుకుని అతని వద్ద నుంచి రూ.మూడు లక్షలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. అరెస్టు అయిన వ్యక్తి ఈ డబ్బులు స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ ప్రేమమణి తన ద్వారా తీసుకున్నట్టు చెప్పడంతో కొవ్వూరులో ఆమె పనిచేస్తున్న కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.

పోలవరం నిర్వాసితులకూ జల్లేరు బెడద

జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం, పి.నారాయణపురం గ్రామాల్లో పోలవరం నిర్వాసితులకు పునరావాసం కింద కేటాయిస్తున్న భూములు, ఇళ్లు జల్లేరు జలాశయం విస్తరణ వల్ల ముంపునకు గురికానున్నాయి. రాచన్నగూడెం పి.నారాయణపురం గ్రామాల్లో నిర్వాసితులకు కేటాయిస్తున్న భూములు, ఇళ్ల స్థలాలు రిజర్వాయర్ ముంపు ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్నాయి. రిజర్వాయర్ సామర్థ్యాన్ని 8 నుంచి 20 టీఎంసీలకు పెంచుతుండటంతో ఈ పునరావాస కాలనీలూ ముంపులోకి వస్తాయన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ప్రభుత్వం మాత్రం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు.

నష్టపరిహారం రాలేదు



అవార్డు విచారణ జరిగి ఇప్పటికి మూడేళ్లయింది. ఇప్పటి వరకూ పరిహారం రాలేదు. ముంపు గ్రామాల్లో ఉన్న గిరిజనులకు నష్టపరిహారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చినట్టే 2013 చట్ట ప్రకారం ఇవ్వాలి. ప్రభుత్వం దీనిపై ఒక నిర్ణయం తీసుకోవాలి.

– బుద్దా వీర్రాజు, పి.నారాయణపురం

మూడేళ్లుగా తిరుగుతున్నా



ముంపు పరిహారం కోసం మూడేళ్లుగా తిరుగుతున్నా. గిరిజనుల భూములకు కూడా ఇవ్వడం లేదు. వివాదాల పేరు చెప్పి సొంత భూములకూ పరిహారం ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు. ఇప్పటికైనా న్యాయం చేయాలి.

– చిర్రి బాలరాజు, బరికలపాడు

విజిలెన్స్ తనిఖీలు

జీలుగుమిల్లి : రాష్ట్ర సరిహద్దులోని జీలుగుమిల్లి ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద వారాంతపు తనిఖీలలో భాగంగా శనివారం విజిలెన్స్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో టాక్స్ చెల్లించకుండా రవాణా చేస్తున్న వాహనాల నుంచి రూ. 2,18,030 అపరాధ రుసుం వసూలు చేసినట్టు విజిలెన్స్ సీఐ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. తనిఖీలలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు



బాల్య వివాహన్ని అడ్డుకుని ఇరుపక్షాల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

నరసాపురం రూరల్ :

నరసాపురం మండలం పెదమైనవానిలంకలో బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. సేకరించిన వివరాల ప్రకారం.. బియ్యపుతిప్ప గ్రామానికి చెందిన మల్లాడి నర్శింహస్వామి కుమార్తె దేవికి 15ఏళ్లు. ఈమెను పెదమైనవానిలంక గ్రామానికి చెందిన పొన్నమండ సత్యనారాయణ కుమారుడు లోవరాజు ప్రేమిస్తున్నాడు. ఈనేపథ్యంలో వారిద్దరికీ పెళ్లి చేసేందుకు పెద్దల సమక్షంలో ఒప్పందం జరిగింది. పెళ్లికి పెద్దలు సమాయత్తమవుతున్నారు. పెదమైనవానిలంక గ్రామంలోని షారోన్ గాస్పెల్ ప్రార్థనామందిరంలో పెళ్లిచేయాలని పెద్దలు నిశ్చయించారు. ఈ సమాచారం అందుకున్న చైల్డ్ హెల్ప్‌లైన్ వెంటనే స్పందించింది. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులరాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి, సీడీపీవో సి.హెచ్.ఇందిర తదితరులు మొగల్తూరు పోలీసులు, రెవెన్యూ అధికారుల సహకారంతో చర్చి ప్రాంగణానికి చేరుకుని వివాహాన్ని అడ్డుకున్నారు. ఇరువర్గాల వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. దీంతో వివాహాన్ని వాయిదా వేసేందుకు ఇరువర్గాలూ అంగీకరించాయి.

డ్వాక్రా మహిళలు వృత్తి శిక్షణ పొందాలి



సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ప్రకాశరావు

నరసాపురం : డ్వాక్రా మహిళలు వృత్తి శిక్షణ పొంది, వివిధ రకాల చిరు వ్యాపారాలు ప్రారంభించాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ప్రకాశరావు సూచించారు. శనివారం మునిసిపల్ కార్యాలయంలో ఆయన డ్వాక్రా మహిళలతో సమావేశమయ్యారు. మెప్మా ఆధ్వర్యంలో 62 రకాల వృత్తి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తమకు అనుకూలంగా ఉన్న కోర్సులను నేర్చుకోవాలని సూచించారు. పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడానికి రిసోర్స్‌పర్సన్లు, మెప్మా సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

టెర్రర్ హైవే



ఏలూరు ఆశ్రం ఆస్పత్రి జంక్షన్‌లో బస్సును ఢీకొన్న కంటైనర్ లారీ (ఫైల్)

తణుకులో జాతీయ రహదారి-16

ఎన్‌హెచ్-16 మృత్యుదారిలా మారింది. అడుగుకో గండం.. కిలోమీటరుకో ప్రమాదం.. అన్నట్టు తయారైంది. జిల్లాలోని జాతీయ రహదారిపై ప్రమాదకరమైన జంక్షన్లు, మలుపులు, ఇంజినీరింగ్ లోపాలకు వాహనాల వేగం తోడై మృత్యు ఘంటికలు మోగిస్తున్నాయి. మితిమీరిన వేగం, నియంత్రణ లేని చోదకంతో వాహనాలు ఢీకొట్టడం లేదా అదుపు తప్పడం జరుగుతున్నాయి. దీనికి తోడు జాతీయ రహదారి వెంబడి ఆక్రమణలు ప్రమాద హేతువులుగా మారాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు జాతీయ రహదారి భద్రత విభాగం దృష్టి సారించింది. రవాణాశాఖ, పోలీసు, రెవెన్యూ అధికారులతోపాటు హైవే అథారిటీ సమన్వయంతో రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అంశాలపై కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా రవాణా, పోలీసు, హైవే అథారిటీ అధికారులు ఇంజినీరింగ్ విద్యార్థుల సహకారంతో జాతీయ రహదారి వెంబడి రోడ్డు సేఫ్టీ సర్వే చేపట్టారు.

- రక్తమోడుతున్న జాతీయ రహదారి-16
- జిల్లాలో భయపెడుతున్న జంక్షన్లు
- ప్రమాదాల నివారణపై కేంద్రం దృష్టి
- రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ఏర్పాటు
- హైవే రహదారి భద్రతపై ఆడిటింగ్

తణుకు :

జాతీయ రహదారిపై ఎక్కువ శాతం మితిమీరిన వేగం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు రోడ్డు నిర్మాణం సమయంలో ఇంజినీరింగ్ లోపాలు కారణంగా ప్రమాదాల సంఖ్య పెరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. దేశంలో ఏటా రోడ్డు ప్రమాదాల్లో 1.35 లక్షల మంది మృతి చెందుతుండగా 8 లక్షల మంది

ప్రమాదాలు ఇలా

(తణుకు, భీమడోలు, చేబ్రోలు, పెదపాడు, పెదవేగి పరిధిలో)

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు
2015	318	314
2016	246	97
2017 (ఇప్పటివరకూ)	114	35

శాశ్వత అంగవైకల్యం చెందుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఈ సంఖ్యను 2020 నాటికి యాభై శాతం తగ్గించాలని కేంద్రం యోచిస్తోంది. అయితే హైవే అథారిటీ అధికారులు రోడ్డు నిర్వహణపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కిలోమీటరుకు రూ.30 వేలు చొప్పున ప్రభుత్వం కేవలం నిర్వహణకే వెచ్చిస్తున్నా కనీసం రోడ్డు మధ్యలో డివైడర్లపై నాటిన మొక్కలను సైతం పర్యవేక్షించలేని దుస్థితిలో ఉందంటే పరిస్థితి అర్థం అవుతోంది.

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..

జాతీయ రహదారి వెంబడి లైటింగ్ పెంచాల్సి ఉందనీ మరోవైపు రోడ్డు మధ్యభాగంలో పెంచిన చెట్లు

జిల్లాలో ఎన్‌హెచ్-16 మొత్తం కిలోమీటర్లు 135

మండలాలు :

ఏలూరు, దెందులూరు, భీమడోలు, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు, పెరవలి, పెనుగొండ

అత్యంత ప్రమాదకర జంక్షన్లు :

ఏలూరు ఆశ్రం, కైకరం, తేతలి జంక్షన్లు

ప్రమాదకరమైన జంక్షన్లు :

సత్యనారాయణపురం, గుండుగొలను, తాడేపల్లిగూడెం, దువ్వ

60 సెంటీమీటర్లు వరకు మాత్రమే ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి. హైవే మార్జిన్ నుంచి 150 మీటర్ల వరకు ఎలాంటి కట్టడాలు ఉండకూడదు. మరో 30 మీటర్లు రిజర్వులో ఉండాల్సి ఉంది. ముఖ్యంగా జంక్షన్‌లకు 500 మీటర్లు దూరంలో పెట్రోలు బంకులు ఉండాలి. హైవే వెంబడి కనుచూపు మేరలో ఎలాంటి హోర్డింగులు ఉండకూడదు. ఈ పరిస్థితుల్లో జిల్లావ్యాప్తంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇరువైపులా భారీ ఎత్తున ఆక్రమణలు జరగడంతో ప్రమాదాలకు తావిస్తోందనే విమర్శలు ఉన్నాయి.

ఎక్కువ ప్రమాదాలు ఇక్కడే..

జిల్లాలో హనుమాజన్ జంక్షన్ నుంచి పెనుగొండ మండలం దొంగరావిపాలెంలో వరకూ జాతీయ రహదారి విస్తరించి ఉంది. జిల్లాలోని తొమ్మిది మండలాలు మీదుగా రహదారి వెళుతోంది. ఆయా ప్రాంతాల్లోని మూడు అత్యంత ప్రమాదకర జంక్షన్లు ఉండగా, ఐదు వరకు ప్రమాదకర జంక్షన్లు ఉన్నాయి. ఎక్కువ ప్రమాదాలు ఈ ప్రాంతాల్లోనే జరుగుతున్నట్టు జాతీయ రహదారి భద్రత విభాగం నిర్ధారించింది. ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి? ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గతంలోనే జిల్లా పోలీసు, రవాణాశాఖ అధికారులను కేంద్రం వివరణ కోరింది.

నిర్లక్ష్యంతోనే ప్రమాదం

జిల్లాలోని జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువగా నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టిన సంఘటనలే తరచూ కనిపిస్తున్నాయి. గతంతో పోల్చితే ప్రమాదాల తీవ్రత తగ్గుతున్నా 80 శాతం మేర తగ్గించాలని కేంద్రం యోచిస్తోంది. ప్రమాదం జరిగినప్పటికీ గాయపడిన వ్యక్తి ప్రాణాలు కాపాడటానికి చర్యలు తీసుకునేలా అధికారులు దృష్టిసారించారు. ప్రతి మూడు జిల్లాలకు ఒక్కో హెలీ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఇందుకు ప్రత్యేకంగా స్థలాలను సైతం గుర్తించే పనిలో ఉన్నారు. రవాణా, పోలీసు, హైవే అథారిటీ అధికారులు ఇంజినీరింగ్ విద్యార్థుల సహకారంతో జాతీయ రహదారి వెంబడి రోడ్డు సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టారు. తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు ప్రాంతాల్లో ఇదే తరహాలో బృందాలు పర్యవేక్షిస్తూ సర్వే చేస్తున్నారు.

ఇంజినీరింగ్ లోపాలు



జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణంలో చాలా ఇంజినీరింగ్ లోపాలున్నాయి. ముఖ్యంగా అవసరం లేని ప్రాంతాల్లో డివైడర్‌లు ఏర్పాటు, రహదారి వెంబడి ఆక్రమణలు ప్రమాదాల తీవ్రత పెంచుతున్నాయి. మిగిలిన జిల్లాలతో పోల్చితే ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. లోపాలను గుర్తించి జాతీయ రోడ్డు సేఫ్టీ కౌన్సిల్‌కు నివేదించనున్నాం.

– బి.రమేష్, రాష్ట్ర రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సభ్యుడు, విజయనగరం

క్షమించే రోడ్లు పేరుతో..



హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలిగించడం చట్టరీత్యానేరం. ఇలాంటి పరిస్థితుల్లో రోడ్డుకిరువైపులా గ్రామాలు, పట్టణాలు విస్తరించడంతో ట్రాఫిక్ పెరిగింది. దీంతో రవాణా శాఖ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం గతంతో ప్రమాదాల నివారణపై కొన్ని సూచనలు చేశారు. క్షమించే రోడ్లు పేరుతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాం. ప్రమాదం జరిగినా ప్రాణాలు పోకుండా తీసుకునే చర్యలపై దృష్టి సారించాం. – కె.ప్రవీణ్, ఎంవీఐ, విశాఖ

అవగాహన కల్పిస్తున్నాం



భారీ వాహనాలు, రవాణా వాహనాలు నడిపే డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నాం. రోడ్డు ప్రమాదాల నివారణకు ముఖ్యంగా 'ట్రిపుల్ ఈ' నినాదం ప్రాచుర్యంలోకి తెస్తున్నాం. ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్ అనే అంశాలపై దృష్టి సారించి రోడ్డు నిర్వహణలో లోపాలను కేంద్ర కౌన్సిల్ దృష్టికి తీసుకువెళుతున్నాం. సాధ్యమైనంత వరకూ ప్రమాదాలు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం.

– ఎన్‌యూఎన్‌ఎస్ శ్రీనివాస్, ఎంవీఐ, తణుకు

1,100 జీడిగింజల బస్తాలు చోరీ

నల్లజర్ల : నల్లజర్ల మండలం దూబచర్లలోని జీడిగింజల గొడౌన్‌లో 1,100 జీడిగింజల బస్తాలు చోరీ అయ్యాయి. ఈనెల 23న విషయం వెలుగులోకి వచ్చింది. అనంతపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.. దూబచర్ల పరిసర గ్రామాల్లో జీడిగింజల ఫ్యాక్టరీలు అధికంగా ఉన్నాయి. వ్యాపారి తొమ్మండ్రు రవి ఈఏడాది మేలో 2,200 బస్తాలు జీడిగింజలను రైతుల నుంచి కొనుగోలు చేశారు. రైతులకు సొమ్ము చెల్లించే నిమిత్తం కాకినాడ ఇండస్ ఇండ్ బ్యాంకు రూ.1.20 కోట్లు అప్పు ఇచ్చింది. ఇందుకు మధ్యవర్తిత్వం స్టార్‌అగ్రీ సంస్థ నిర్వహించింది. ఈ సంస్థ గోడౌన్ వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి రెండు రోజులకోసారి స్టాకును పరిశీలిస్తుంటుంది. ఈ నేపథ్యంలో ఈనెల 18న సదరు బ్యాంకు ప్రతినిధులు వచ్చి సరుకు సరిచూసుకున్నారు. మరలా ఈనెల 23న రాగా గోడౌన్ తాళాలు వేరుగా ఉండటాన్ని

సొత్తు విలువ రూ.77 లక్షలు



చోరీ జరిగిన జీడిగింజల గోడౌన్

బ్యాంకు ప్రతినిధులు గుర్తించారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారి ఆధ్వర్యంలో తాళాలు పగులగొట్టి స్టాకును పరిశీలించగా 1,100 బస్తాలు తక్కువుగా ఉన్నట్టు తేలింది. దీని విలువ రూ.77 లక్షలుగా గుర్తించారు. సెక్యూరిటీ గార్డులు ఉండగా అంత పెద్ద మొత్తంలో బస్తాలు ఏమయ్యాయో తెలియడం లేదు. ఏలూరు నుంచి డాగ్ స్క్వాడ్‌ను తీసుకురాగా వర్షం పడటంతో పోలీసు జాగిలం అక్కడక్కడే తిరిగి వెళ్లిపోయింది. గొడౌన్ ఉన్న ప్రహరీ ఆవరణలో పాల చిల్లింగ్ సెంటర్ ఉంది. రాత్రి 12 గంటల వరకు అక్కడ ప్రోసెస్ జరుగుతూనే ఉంటుంది. ఇంటి యజమాని అదే ఆవరణలోనే ఉంటారు. గోడౌన్ ఆవరణలోకి లారీ కూడా ప్రవేశించలేదు. ఐషర్ వంటి వ్యానుతో తరలిస్తే ఒక్కో ట్రిప్పునకు 40కు మించి బస్తాలు బయటకురావు. ఈ లెక్కన కనీసం 30 ట్రిప్పులు వేయాల్సి ఉంటుంది. ఇంతలా తరలిస్తున్నా ఎవరూ చూడలేదా..! ఒకవేళ చూసినా యజమానులే తరలిస్తున్నారని అనుకున్నారా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. అయితే ఎవరికీ తెలియకుండా 1,100 బస్తాలు ఎలా తరలించారనే దానిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. స్టార్ అగ్రి మేనేజర్ రెడ్డి నాగేశ్వరావు ఫిర్యాదు మేరకు తాడేపల్లిగూడెం టౌన్ సీఐ మూర్తి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యం



మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

ఎవరికి ఏ ఖాతా పదిలం..?

- ఒకటి రెండు బ్యాంకు ఖాతాలకే పరిమితమవడం శ్రేయస్కరం
- అవసరాన్ని బట్టి పలు రకాల ఖాతాలు
- ఉమ్మడి ఖాతాల్లోనూ వివిధ రకాలు

నిడమర్రు :

బ్యాంకులో ఎన్నిరకాల ఖాతాలు (ఎకౌంట్స్) ఉన్నాయి. వాటిలో మన అవసరాల బట్టి ఏది ప్రయోజనకరం, ఉమ్మడి ఖాతాలవల్ల లాభాలేంటి, మైనర్ ఖాతాలపై మనకు ఏమాత్రం అవగాహన ఉంది ... ఒక వ్యక్తికి ఎన్ని ఖాతాలు ఉంటే శ్రేయస్కరం తదితర సమాచారం ఈరోజు తెలుసుకుందాం..

ఉమ్మడి ఖాతాల్లో రకాలు

- **ఐదర్ ఆర్ సర్వైవర్:** ఇది సాధారణ జాయింట్ అకౌంట్. ఇద్దరు వ్యక్తులు దీన్ని అపరేట్ చేసుకోవచ్చు. ఇద్దరూ వేర్వేరు నామినీలను సూచించవచ్చు. ఎవరైనా మరణిస్తే నామినీకి చెల్లించాల్సినది ఉంటే చెల్లిస్తారు. ఇద్దరిలో మిగిలిన వ్యక్తి ఖాతాను యథాతథంగా కొనసాగించవచ్చు.
- **ఎనీవన్ ఆర్ సర్వైవర్:** ఇది కూడా సాధారణ జాయింట్ ఎకౌంట్ లాంటిదే. కాకపోతే ఇక్కడ ఇద్దరు కంటే ఎక్కువ మంది ఖాతాను అపరేట్ చేయవచ్చు. భార్య, తల్లి, తండ్రి కూడా తన ఖాతాను అపరేట్ చేసుకోవాలంటే ఈ ఖాతా తీసుకోవచ్చు. ఖాతాదారుల్లో ఒకరు మరణించినా మిగిలిన వారు అదే ఖాతాను కొనసాగించుకోవచ్చు.
- **ఫార్మర్ ఆర్ సర్వైవర్:** ఈ ఖాతాలో మొదటి ఖాతాదారుడు మాత్రమే ఖాతాను నిర్వహించుకోవడానికి అవకాశం ఉంటుంది. మొదటి ఖాతాదారుడు మరణించిన సందర్భాల్లోనే రెండో ఖాతాదారుడు ఖాతాను కొనసాగించే వీలుంటుంది.
- **లేటర్/ సర్వైవర్:** ఈ ఖాతాను ఉమ్మడి ఖాతాదారుల్లో రెండో ఖాతాదారుడు మాత్రమే నిర్వహించడానికి అనుమతి ఉంది. రెండో ఖాతాదారుడు మరణించిన సందర్భంలో మొదటి ఖాతాదారుడు ఆపరేట్ చేయడానికి అవకాశం వస్తుంది.
- **జాయింట్లీ ఆర్ సర్వైవర్:** ఇందులో ఇద్దరు ఖాతాదారులు కలసి ఖాతాను నిర్వహించుకోవచ్చు. ఒకరు మరణిస్తే రెండో వ్యక్తి తన పేరు మీద మార్చుకోవచ్చు. జాయింట్ అకౌంట్లలో ఉమ్మడి ఖాతాదారుల్లో ఒకరిని తొలగించడం, మరొకరిని యాడ్ చేసుకోవడానికి వీలుంటుంది. కాకాపోతే అందుకు ఉమ్మడి ఖాతాదారులు అంగీకరించాల్సి ఉంది.
- **మైనర్లూ బ్యాంక్ ఖాతాలు నిర్వహించుకోవచ్చు**

బ్యాంకుల్లో మైనర్ల పేరిట కూడా పలు రకాల ఖాతాలు నిర్వహించుకోవచ్చు. పదేళ్లు నిండే వరకు తల్లి/తండ్రి/సంరక్షకుడు ఖాతా ఆపరేట్ చేయడానికి అనుమతి ఉంటుంది. పదేళ్లు దాటినవారు స్వతంత్రంగా బ్యాంక్ ఖాతా నిర్వహించుకోవచ్చు. కానీ లావాదేవీల విషయంలో కొన్ని పరిమితులు ఉన్నాయి. 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఆఖాతాను తాను స్వతంత్రంగా నిర్వహించుకుంటానని మైనారిటీ తీరిన వ్యక్తి స్పష్టం చేసే వరకూ అందులో లావాదేవీలను అనుమతించరు.

సీనియర్ సిటిజన్స్ ఖాతాలు ఇలా..

సేవింగ్స్, ఇతర ఖాతాల నిబంధనలే వృద్ధుల ఖాతాలకు కూడా వర్తిస్తాయి. కాకపోతే డిపాజిట్లపై పలు బ్యాంకులు వీరికి 0.5 శాతం నుంచి 0.75 శాతం వరకూ అదనంగా వడ్డీ చెల్లిస్తున్నాయి. ఇటీవల సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ఖాతాను కేంద్ర ప్రభుత్వం తాజాగా బ్యాంకుల్లోనూ ఓపెన్ చేసుకునేందుకు అనుమతించింది. దీని వల్ల సేవింగ్ ఖాతాలో ఇచ్చే వడ్డీకి అదనంగా 0.5 శాతం వడ్డీ లభిస్తుంది.

ఒకటి రెండు మించి ఖాతాలు వద్దు

ఆదాయ పన్ను శాఖ కళ్లు గప్పేందుకు చాలా ఖాతాలు నిర్వహించడం తెలివైన నిర్ణయం కాదని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే అన్ని బ్యాంకులు వారి ఖాతాదారుల నుంచి ఆధార్/ పాన్ నంబర్ తీసుకుంటున్నాయి. ఒక పాన్ నంబర్‌తో ఎక్కడ ఏమున్నా ఐటీ శాఖ తెలుసుకునే అవకాశం ఉంది. కాబట్టి సాధారణంగా రెండు బ్యాంకు ఖాతాలకు మించి ఉంటే ఉపయోగం లేదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

ఖాతాలు ఎక్కువైన కొద్దీ వాటి లావాదేవీలను పరిశీలించుకునే సమయం ఉండదని చెబుతున్నారు. అన్నింటికీ ఏటీఎం కార్డులు, వాటికి వార్షిక చార్జీల భారం ఉంటుంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో పాస్‌వర్డ్‌లు, యూజర్ ఐడీ ఇవన్నీ గుర్తించుకోవడం కష్టంగా ఉంటుంది. జీరో బ్యాలెన్స్ ఖాతాలు కాని వాటిలో మినిమమ్ బ్యాలెన్స్ ఉంచాల్సిన ఖాతాలు రన్నింగ్ చెయ్యడం వల్ల వడ్డీ నష్టపోవాలి.

ఉద్యోగులకు రెండు ఖాతాలు ఉత్తమం

ఉద్యోగులు వారి బ్యాంక్ ఖాతాలకు సంబంధించి జీతం తీసుకునేందుకు ఒకటి, నగదు చెల్లింపులన్నింటికీ వేరొక ఖాతా ఉండటం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. ఉద్యోగులు వారి నెలవారీ జీతం పడిన వెంటనే ఆ మొత్తాన్ని వేరే ఖాతాకు బదిలీ చేసి ఖర్చులు ఇతర లావాదేవీలు రెండో ఖాతా నుండే చెయ్యడం వల్ల లావాదేవీలపై ఒక అవగాహన ఉంటుందని చెబుతున్నారు.

అలాగే ఎస్‌బీఐ వంటి కొన్ని బ్యాంకులు రుణ వాయిదాలు చెల్లించాల్సినపుడు జీతం ఖాతాలో రుణ వాయిదా కంటే తక్కువ నగదు ఉంటే, ఆనెల 1వ తేదీ నుంచే ఎకౌంట్ విత్‌డ్రాలు లాక్ చేస్తున్నాయి.

ఏలూరు వాతావరణం

గరిష్టం : 31.5 | కనిష్టం : 25.7

నేడు : పిల్ల గాలులు వీస్తాయి. ఓ మోస్తరు వేడి ఉక్కపోత. ఉదయం, సాయంత్రం, రాత్రి వాతావరణం ఆహ్లాదం. ఆకాశం మేఘావృతం. గరిష్టం 32 డి.సె. కనిష్టం 25 డి.సె.

రేపు : ఓ మోస్తరు గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం. పగలు వేడి, ఉక్కపోత. ఉదయం కూడా ఓ మోస్తరు వేడి వాతావరణం. గరిష్టం 32 డి.సె. కనిష్టం 25 డి.సె.

మంగళవారం: కొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉంది. పిల్ల గాలులు వీయవచ్చు. పగలు వేడి, ఉక్కపోత. ఆకాశం మేఘావృతం. గరిష్టం 33 డి.సె. కనిష్టం 26 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

రైల్వే సమాచారం

భీమవరం జంక్షన్ నుంచి విజయవాడకు

57218	ఫ్యాసింజర్	మాచర్ల–భీమవరం	డైలీ	14.40	----
77204	ప్యాసింజర్	గుడివాడ–నరసాపురం	డైలీ	17.50	17.55
77232	ప్యాసింజర్	భీమవరం – గుడివాడ	డైలీ	----	05.25
57282	ఫ్యాసింజర్	నరసాపురం – గుంటూరు	డైలీ	07.05	07.10
77203	ప్యాసింజర్	నరసాపురం – గుడివాడ	డైలీ	08.50	08.55
57298	ప్యాసింజర్	నరసాపురం – గుంటూరు	డైలీ	13.40	13.45
57280	ఫ్యాసింజర్	భీమవరం – గుడివాడ	డైలీ	----	15.40
77205	ప్యాసింజర్	నరసాపురం – భీమవరం	డైలీ	16.50	16.55
17404	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – తిరుపతి	డైలీ	18.15	18.20
17255	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – హైదరాబాద్	డైలీ	19.45	19.50
77206	ప్యాసింజర్	భీమవరం – విజయవాడ	డైలీ	----	21.15

భీమవరం జంక్షన్ నుంచి నిడదవోలు వైపునకు

57264	ప్యాసింజర్	నరసాపురం – విశాఖపట్న	డైలీ	00.10	00.40
57262	ప్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	08.55	----
77238	ప్యాసింజర్	రాజమండ్రి– భీమవరం	డైలీ	14.35	----
77240	ప్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	19.50	----
57279	ప్యాసింజర్	గుడివాడ –నరసాపురం	డైలీ	20.45	20.50
57281	ఫ్యాసింజర్	గుంటూరు – నరసాపురం	డైలీ	21.32	21.35
77241	ఫ్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	23.15	----
57229	ప్యాసింజర్	మచిలీపట్నం-నరసాపురం-విశాఖపట్నం	డైలీ	00.15	00.35
57263	ప్యాసింజర్	నరసాపురం – నిడదవోలు	డైలీ	05.10	05.20
77237	ఫ్యాసింజర్	భీమవరం – రాజమండ్రి	డైలీ	----	07.30
17241	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – విశాఖపట్నం	డైలీ	10.55	11.00
57259	ప్యాసింజర్	భీమవరం – రాజమండ్రి	డైలీ	----	14.45
77239	ప్యాసింజర్	భీమవరం– నిడదవోలు	డైలీ	----	15.50
77243	ప్యాసింజర్	భీమవరం టౌన్–నిడదవోలు	డైలీ	17.25	17.55
77241	ప్యాసింజర్	నరసాపురం – రాజమండ్రి	డైలీ	20.45	20.50

భీమవరం జంక్షన్ నుంచి నరసాపురం వైపునకు

57230	ప్యాసింజర్	విశాఖ–నరసాపురం–మచిలీపట్నం	డైలీ	03.05	03.50
57265	ప్యాసింజర్	విశాఖపట్నం – నరసాపురం	డైలీ	----	03.50
17403	ఎక్స్‌ప్రెస్	తిరుపతి – నరసాపురం	డైలీ	05.11	05.12
77202	ప్యాసింజర్	గుడివాడ –నరసాపురం	డైలీ	06.15	06.20
77242	ప్యాసింజర్	రాజమండ్రి –భీమవరం	డైలీ	07.10	----
17256	ఎక్స్‌ప్రెస్	హైదరాబాద్–నరసాపురం	డైలీ	07.05	07.10
57260	ప్యాసింజర్	రాజమండ్రి– నరసాపురం	డైలీ	10.25	10.30
77231	ప్యాసింజర్	విజయవాడ – భీమవరం	డైలీ	11.00	----
77233	ప్యాసింజర్	భీమవరం–నరసాపురం	డైలీ	----	11.20
17242	ఎక్స్‌ప్రెస్	విశాఖపట్నం –నరసాపురం	డైలీ	13.38	13.41
77204	ప్యాసింజర్	గుడివాడ –నరసాపురం	డైలీ	17.50	15.55

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫేరీ

బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.29,670

22 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.27,740

వెండి కిలో ధర రూ.39,530

కొబ్బరి ధరలు పాలకొల్లు



పాత కాయ
(వెయ్యింటికి) రూ. 10,000

కొత్త కాయ
(వెయ్యింటికి) రూ. 9,000

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలు


పెనుమంట్ర మండలం వెలగలేరులో పత్రితో విఘ్నేశ్వరుడిని పూజిస్తున్న మహిళలు


ఆచంట కుక్కలకోటి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం


నిమజ్జనానికి తరలివెళుతున్న ఆచంట టాక్సీస్టాండ్‌లోని వినాయకుని ప్రతిమ

ఆచంట :

వినాయక చవితి వేడుకలు వాడ వాడలా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్వామివారి ఆలయాలతోపాటు, ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు మండపాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. ఆచంటలోని కొత్తూరు సెంటర్ వినాయకుని ఆలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయం వద్ద ఐదు రోజుల పాటు వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. స్థానిక మన్నెవారి వీధి, ఉయ్యాలతాళ్ల సెంటర్, కాపుల వీధి, మానెవారి పాలెం, మన్నెవారి వీధి, కుక్కలకోటి వీధి, నటరాజ్ థియేటరు వీధి, కవురుపాలెంలో ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి స్వామి వారి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. మండలంలోని కొడమంచిలి, వల్లూరు, ఎ.వేమవరం, పెనుమంచిలి, కరుగోరుమిల్లి, పెదమల్లం తదతర గ్రామాల్లో పెద్ద ఎత్తున చవితి వేడుకలు నిర్వహించారు.

వేడుకగా విగ్రహాల నిమజ్జనం

చవితి వేడుకల సందర్భంగా పలు ఆలయాల వద్ద ప్రతిష్ఠించిన స్వామి విగ్రహాలను శనివారం కోడేరులోని వశిష్ట గోదావరిలో నిమజ్జనం చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో భక్తుల కోలాహలం, తీన్‌మార్ డప్పు వాద్యాలతో ఆయా గ్రామాల్లో ఊరేగించి వశిష్ట గోదావరిలో నిమజ్జనం చేశారు.

ఉత్సాహంగా చవితి వేడుకలు

పెనుగొండ : పెనుగొండలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుగొండలోని అన్ని కూడళ్లలోనూ గణనాథులను తీర్చిదిద్దారు. దీంతో గ్రామమంతా సందడి నెలకొంది. గాంధీ బొమ్మల సెంటర్‌లో విద్యుత్ దీపాల అలంకరణతో వినాయకుని మండప పరిసర ప్రాంతాలను తీర్చిదిద్దారు. పెనుగొండ పంచాయతీ వద్ద సంపత్ వినాయకుని ఆలయంలోనూ, సిద్ధాంతం సిద్ధివినాయక ఆలయంలో ప్రత్యేక చవితి పూజలు నిర్వహించారు. చరిత్ర ప్రసిద్ధి గాంచిన ఆలయం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనోత్సవం

పెనుగొండ: వశిష్ట గోదావరిలో గణపతి నిమజ్జనాలు వైభవంగా జరిగాయి. చవితి పూజా కార్యక్రమాలు అనంతరం సిద్ధాంతంలో పలు సంఘాల ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. గంగపుత్రుల యువజన సంఘం, శెట్టి బలిజ యువజన సంఘాల ఆధ్వర్యంలో గణనాథులను ఊరేగించారు. బాణ సంచా కాల్పులతోనూ, బుట్టబొమ్మలు, విచిత్ర వేషదారణలు, వాద్యాలతో కనులకింపుగా, వీనుల విందుగా ఊరేగింపులు నిర్వహించారు. రావిశెట్టు సెంటర్‌లో కోలాటం వేశారు. తానేష్‌పాలెం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కర్రసాధనాలు, కోలాటాలు, ఎండ్ల బండ్లపై వేష ధారణలు ఆకట్టుకొన్నాయి. రూపాయల కట్టలతో వినాయకుడిని ఆలంకరించారు. గంగపుత్రుల యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని వైభవంగా ఊరేగించారు. మరో శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘటాల దిబ్బ నుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేశారు. నిమజ్జనంలో యువకులు పోటాపోటీగా పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.


సిద్ధాంతం తానేష్‌పాలెంలో నిమజ్జనోత్సవం


సిద్ధాంతంలో ఎడ్ల బండ్లపై వేషధారణలు

తాళంవారి వీధిలో క్షీణించిన పారిశుద్ధ్యం


తాళంవారి వీధిలో అధ్వానంగా డ్రెయినేజీ

ఆచంట : వల్లూరు పంచాయతీ పరిధిలోని వనువులమ్మ ఆలయానికి వెళ్లే రహదారిలో నాంది ఫౌండేషన్ సమీపంలో తాళంవారి వీధిలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారడంతో పారిశుద్ధ్యం క్షీణించింది. రోజుల తరబడి డ్రెయిన్లు శుభ్రపర్చకపోవడంతో మురుగునీరు ముందుకు పారడం లేదు. దీంతో డ్రెయిన్ నుంచి తీవ్రమైన దుర్గంధం వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడకు వచ్చే సరికి ముక్కు మూసుకుని వెళ్లవలసి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం జేస్తున్నారు. పారిశుధ్యం క్షీణించినా పంచాయతీకి పట్టడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే పంచాయతీ స్పందించి డ్రెయిన్లు శుభ్రపరిచే ఏర్పాటు చేసి ఆనారోగ్యం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



■ **TANTRA INSTITUTE** of English Learning & Communication. contact: 08816-239733 , 95539 37265. [P-856046]

■ **TANTRA LAW ACADAMY** of FERS PRACTICAL TRAINING TO BUDDING LAWYERS. contact: 08816-239733 , 95539 37265. [P-856047]

■ **D.Ed SEATS** కలవు LAST CHANCE D.Ed పాతబ్యాచ్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు.అతి తక్కువ (కౌన్సిలింగ్ ఫీజ్) వివరాలకు M.V.R D.Ed కాలేజ్-అత్తిలి Contact : 94410 92044, 99086 60445. [P-856061]

■ మెరైన్ కన్సల్టెన్సీ: షిప్‌లో(మర్చంట్‌నేవీ)జాబ్ చేయటం కోసం గైడెన్స్ ఇవ్వబడును.Q:మెకానికల్,ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్. ఇంటర్ M.P.C లో 60% మార్క్స్, I.T.I ఫిట్టర్ , 10th సంప్ర॥81799 91541 [P-856017]

■ **ONE SITTING/YEAR** WISE 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc., MBA, Diploma, B.Tech Sv. Rjy. 78424 24824, 8499994456. [R-25]

■ **A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All)** వన్ సిట్టింగ్ **(Disc.)**. ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc **(All)** & **MBA** డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. : 98482 28758, 83097 36046. [P-26]



■ **మామిడితోట అమ్మబడును.** (సెంటు 1.5 L) నరసాపురం నుండి 6 కి.మి, చినసారవ గ్రామంలో తారురోడ్డుకు ఆనుకొని 40 సెంట్లు మామిడి తోట అమ్మకమునకు కలదు. సెల్ : 9133658554 [P-872687]

■ **పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం** దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్రదించండి: 99085 27427, 79895 46672. [P- 856154]

PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 99897 89749 [B-418]

FLAT FOR SALE

■ కాకినాడ :రేచర్లపేట 72 sq yards ఫ్లాట్ అమ్మకానికి గలదు. స్పాట్ రిజిస్ట్రేషన్.సంప్ర: 9713211358,2385742 [C-617225]



■ గిటార్,కీబోర్డ్ పాడ్స్ వయెలిన్, డాన్స్ (క్లాసికల్ & వెస్ట్రన్) స్పోకెన్ ఇంగ్లీష్ & హిందీ నేర్పించబడును భీమవరం , నిడదవోలు సంప్రదించండి: 88862 78811. [P-601796]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856318]

BUSINESS OFFER

■ **రూ.75000/– లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు.** రా మెటిరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

MACHINARY WANTED

■ **మీ వద్ద వున్న హైడ్రాలిక్ మిషన్లు, (జంక్షన్ బాక్స్‌లు & మూతలు తయారు చేయు డై మిషన్లు)** మరియు నీలిమందు డబ్బాలు తయారుచేయు Blow Modeling మిషన్లు కావలెను / కొనబడును. ✆ 78934 96762. [B-599243]

HEALTH

■ **H.I.V.** వ్యాధిగ్రస్తులకు CD4 కౌంట్ పెరుగుదలకు, ఆయుర్వేద చికిత్స మరియు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చూడబడును. అపాయింట్‌మెంట్ కొరకు రామకృష్ణ, రావులపాలెం. సెల్ :98662 54584 [R-840118]

జ్యోతిష్యం

■ కుటుంబ , గృహ వాస్తు , సంతాన, వివాహ, ఉద్యోగము ,కోర్టు, ఆరోగ్య, కుటుంబంలో ఇబ్బందులు మొ॥న విషయాలు చెప్పబడును పై బాగు చేతల గురించి చూడబడును.ఇంటికి వచ్చి చెప్పబడును.శ్రీ కృష్ణ శాస్త్రి సిద్ధాంతి79972 77884. [P-872971]

వధువు కావలెను

■ ఆర్య వైశ్య 55 సం॥లు 5 కోట్ల ఆస్తి గల వరునికి కుల పట్టింపు లేని (వితంతువు , రెండో పెళ్లి అయిన కూడా) 40–50 సం॥ల మధ్య వధువు కావలెను. లత మ్యారేజ్ లింక్స్. సెల్ :98495 61502. [P-856205]

యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీ లంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]



■ గీతాంజలీ జూనియర్ & డిగ్రీ కాలేజీ లో పనిచేయుటకు కంప్యూటర్ మరియు అకౌంట్స్ చెప్పుటకు అనుభవజ్ఞులైన టీచర్స్ కావలెను.సంప్ర॥:90597 22623. [P- 872938]

■ **సూర్య హాస్పటల్:** కొప్పాక (ఏలూరు నుండి 7కి॥మి) నందు పనిచేయుటకు ANM , GNM , B.Sc నర్సులు(F), DMLT , MLT ల్యాబ్ టెక్నీషియన్ & X-ray టెక్నీషియన్ కావలెను.వసతి కలదు.సంప్ర॥:94905 20771. [P- 856040]

■ **Wanted NUR , LKG , UKG Teachers, Accountant, P.E.T, Receptionist, Asst. Teachers Urgently.Qualification:Degree with English medium cont:Tanuku,**94921 07599. [P- 601797]

■ **హైదరాబాద్‌లో ముసలి వారికి మంచన** ఉన్నవారికి 24గం॥లు సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం + వసతి + జీతం సంప్రదించండి : 91216 39596, 90630 10428. [P- 601798]

■ **భీమవరం నందు చిన్న కిరాణాషాపులో** పని చేయుటకు అనుభవం గల వర్కర్ కావలెను.జీతం:6000పై/అనుభవం లేని వార్కి కూడా ప్రాధాన్యత.జీతం:5000 పై కలదు.టైమ్ 9.00 టు 8.30 సంప్రదించండి : 98498 87842. [P- 2713]

■ **వైజాగ్, ఋషికొండ** బీచ్ దగ్గర నూతనంగా పెట్టబోయే హోటల్‌లో పనిచేయుటకు రాజుల మాంసాహార వంటకాలు రుచికరంగా చేయగలిగిన వంటవాళ్ళు కావలెను. వివరాలకు సంప్రదించండి: 80087 67555. [R-260]

■ **రామకృష్ణ ఓల్డేజ్ హోం, విజయవాడలో వృద్ధులు,** మంచాన వున్నవారికి సేవ చేయుటకు సేవాభావం గల ఆడ/మగ వారు కావలెను. మంచి జీతం + భోజనం. ✆ 95420 47788, 96032 03355 [B-560]

■ 1st Step Show Room **భీమవరం** నందు పని చేయుటకు సేల్స్‌బాయ్స్, సేల్స్‌గాల్స్ కావలెను. P.P.రోడ్డు, భీమవరం. సంప్ర॥ 80085 94094 [G-114]

■ **ట్యాక్స్ పనులను** (Business Accounts, GST, TDS, ESI, PF) రాజమండ్రిలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ఫోన్ : 92929 59527 [V- 1023]

■ ఏలూరు : ప్రముఖ మంగళి షాపు (సెలూన్) నందు పనిచేయుటకు మరియు ట్రైనింగ్ ఇవ్వబడును. భోజనం+వసతి సౌకర్యం కల్పించబడును.ఇంటర్వ్యూ: మంగళవారం.సంప్ర: 9963856062 [C-617243]

■ **ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు భీమడోలు లో** పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 8 గం॥, ESI+PF సౌకర్యం కలదు. ✆ 81062 77858, 99517 84506 [B-478]

■ **భీమవరంలో పనిచేయుటకు సెక్యూరిటీ** సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, 8గం॥ డ్యూటీ, PF, ESI సంప్ర: ఫస్ట్ గార్డ్ సెక్యూరిటీ కంపెనీ, ✆ 9949165747, 9985158555. [B-599105]

■ **పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లో** ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ **రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌కు సూపర్** వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు. వయస్సు 30–50 సం॥ చదువు 10th- డిగ్రీ. నాగోల్. Ph: 9505124000, 9505125000 [H-693952]

■ **Wanted Marketing Executive** to work in reputed Industrial Spares shop. No experience needed. should be willing to travel East & West Godavari Dists. Contact with photo. Sree Rama mill stores, opp : Hotel Challa Residency, T. Nagar, RJY [R-860108]

■ **జంగారెడ్డిగూడెంలో శ్రీరామచంద్ర విద్యాసంస్థల** నందు పనిచేయుటకు అనుభజ్ఞులైన English, Maths, Social Studies సబ్జెక్టులను బోధించుటకు హైస్కూలు టీచర్స్ కావలెను మరియు PET, Male వార్డెన్‌లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కలెక్షన్ క్లర్కులు కావలెను. ఇంటర్వ్యూ తేది: 22-08-17 నుండి 31-08-17 వరకు సమయం:9.00 గం॥నుండి. 97035 19056, 94942 67628. [P- 872836]

■ **ప్రముఖ లైఫ్ ఇన్సురెన్స్** కంపెనీ ఏలూరు , తణుకు బ్రాంచ్‌ల నందు ఆఫీస్ వర్క్ చేయుటకు టెలికాలర్స్ స్త్రీ,సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ కావలెను.పూర్తిగా ఆఫీస్ వర్క్ మాత్రమే.ఆకర్షణీయమైన జీతం + కమీషన్ + బోనస్ ఇవ్వబడును మరియు అనుకూలమైన ఆఫీస్ సమయం.అర్హత:10th,ఇంటర్,డిగ్రీ ఆపైన ఏలూరు ,తణుకు చుట్టుప్రక్కల వార్కి ప్రాధాన్యత సంప్రదించండి: 95029 49599. [P- 2632]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సింది గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పాడి-పంట

అరటిపై సికటోక, లద్ది తెగులు



ఖండవల్లిలో సికటోక తెగులు ఆశించిన అరటి తోట

పెరవలి :

అరటి తోటలపై వివిధ రకాల తెగుళ్లు ఆశించి ఉన్నాయని ముఖ్యంగా మొక్క తోటలపై వీటి ప్రభావం అధికంగా ఉందని తణుకు ఉద్యాన అధికారిణి ఎస్.నీలిమ తెలిపారు. వాతావరణంలో వచ్చిన మార్పులు వల్ల తేమశాతం పెరగడంతో మొక్కతోటలపై సికటోక, లద్ది ఎక్కువగా ఆశించి ఉండటంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని చెప్పారు. వీటికి మొదటి దశలోనే నివారణ చర్యలు చేపడితే తోటలను కాపాడుకోవచ్చని చెప్పారు.

సికటోక :

సికటోక తెగులు డెల్టా ప్రాంతంలో అరటి తోటలపై అధికంగా ఉంది. ఇది మొక్క పంటలపై ఎక్కువగా ఆశించడం వల్ల తోటలకు తీవ్ర నష్టం కలుగుతుంది. ఈ తెగులు ప్రభావం వర్షాకాలంలో ఎక్కువగా ఉంటుంది. ఆకులపై చిన్నమచ్చలుగా ఏర్పడి క్రమేపీ పెద్దవై మధ్యలో బూడిద రంగు కలిగి ఉంటాయి. ఈ మచ్చలు గోధుమ రంగుకి మారి ఒకదానితో ఒకటి కలిసిపోయి ఆకులు ఎండిపోతాయి. గెలలు తయారయ్యే సమయంలో తెగులు తీవ్రమైతే నష్టం ఎక్కువగా ఉంటుంది. ఈ తెగులును నివారించడానికి తోటల్లో కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి. నీరు పెట్టినా వెంటనే ఆరిపోయేలా చూడటంతో పాటు నిలువ లేకుండా చేయాలి. అధికారుల సూచనల మేరకు నత్రజని, పొటాష్



లద్ది పురుగులు తినేస్తున్న ఆకు

ఎరువులు వాడాలి. మొక్క చుట్టూ ఉన్న పిలకలను తొలగించాలి. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా క్లోరోథయోనిల్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి తెగులు సోకిన మొక్కలపై పిచికారీ చేయాలి.

లద్ది :

లద్దిపురుగులు ఎక్కువగా లేత తోటలపై ఆశిస్తాయి. మువ్వ ఆకులను ఆశించి పత్రహరితాన్ని గోకి తినివేస్తాయి. ముదురు ఆకులను ఆశించి ఆకులను తినేస్తాయి. దీని ప్రభావం ఎక్కువగా ఉంటే నివారణ చేయడం చాలా కష్టం. లద్ది సోకిందని గమనించిన వెంటనే చర్యలు తీసుకుంటుంటే తోటలకు ఎటువంటి నష్టం కలుగకుండా నివారించవచ్చు.

నివారణ చర్యలు

లద్ది నివారణకు నువాల్యురాన్ 2 మిల్లీ లీటర్లు లేదా క్లోరాంత్రానిలిప్రోల్ 60 మిల్లీలీటర్లు లేదా ఫైనోసాడ్ 60 మిల్లీ లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే నివారించవచ్చు. లద్దిపురుగులు పెద్ద సైజులో ఉంటే అరకిలో బెల్లం, మోనోక్రోటోఫాస్ అరలీటరు లేదా క్వినాల్‌ఫాస్ అరలీటరు కలిపి ఉండలుగా చేసి సాయంత్రం వేళల్లో మొక్క చుట్టూ వేస్తే వాటిని తిని చనిపోతాయి.

ముందస్తు సాగుతో పరిస్థితులు అనుకూలం

పెనుగొండ : ముందస్తు వరి సాగు కోసం కాలువలకు నీరు ముందుగా వదలడంతో రైతులు నాట్లు త్వరగా వేశారని, దీనికి తోడు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో చీడపీడల ఉధృతి తక్కువగా ఉందని మార్టేరులోని ఆంధ్రప్రదేశ్ వరి పరిశోధన సంస్థ డైరెక్టర్ పాలడుగు సత్యనారాయణ తెలిపారు. వరి పరిశోధన సంస్థలో జిల్లాలోని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో శనివారం శిక్షణ, ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. సాగులో ఇబ్బందులు, సాగు పరిస్థితులపై చర్చించడానికి ప్రతి నెలా టీ అండ్ వీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనికి వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ సంస్థల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ జిల్లా ఉప సంయుక్త సంచాలకులు సుధారాణి మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం, వివిధ పంటల సాగు విస్తీర్ణం గురించి వివరించారు. జిల్లాలో జింక్ లోపం, వరి పంటలో తాటాకు పురుగు గమనించినట్టు చెప్పారు.

వాహనాల దొంగలు అరెస్ట్

● రూ.20 లక్షల విలువైన ట్రాక్టర్లు, ట్రక్కులు, మినీ వ్యాన్లు స్వాధీనం ● ఉభయగోదావరి జిల్లాల్లో చోరీలు

కొవ్వూరు :

అంతర్ జిల్లాల్లో వాహనాల చోరీలకు పాల్పడిన ఇద్దరు నిందితులను కొవ్వూరు గామన్ బ్రిడ్జి జంక్షన్ వద్ద క్రైమ్ కంట్రోల్ స్టేషన్ (సీసీఎస్) సీఐ బీఎన్ నాయక్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. శుక్రవారం పట్టణంలోని సీసీఎస్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. గతనెల 12న దేవరపల్లి మండలం దుద్దుకూరులో కాకర్ల గంగారావు, నారాయణ గంగయ్య పొలంలో ఉన్న రెండు ట్రాక్టర్ డిస్కులు, రెండు చక్రాల ట్రాక్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. దీనిపై ఎస్సై పి.వాసు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా గామన్ బ్రిడ్జి జంక్షన్ వద్ద తనతో పాటు దేవరపల్లి ఎస్సై, ఇతర సిబ్బంది కలిసి ఇద్దరు నిందుతులను అరెస్ట్ చేశామని సీఐ చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన తూము శ్రీనివాసరావు, జగ్గంపేట నెప్రుకాలనీకి చెందిన పురంశెట్టి వీర వెంకట సత్యనారాయణ(వీరబాబు)ను అరెస్ట్ చేశామన్నారు. వీరి నుంచి రెండు ట్రాక్టర్‌లు, నాలుగు ట్రక్‌లు, రెండు మినీ వ్యాన్‌లు, రెండు ట్రాక్టర్ టైర్ డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గతంలో కాకినాడ జైలులో ఉండగా వీరిద్దరి మధ్య స్నేహం పెరిగిందని తెలిపారు. ఇద్దరిపై చోరీ కేసులు ఉన్నాయని, ఏడు కేసుల్లో మొత్తం ఎనిమిది వాహనాలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరుకి చెందిన ఒక ట్రక్, రెండు టైరు డిస్క్‌లు, చాగల్లులో ట్రక్, కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెంలో ట్రక్, ఉండి మండలం కలిసిపూడిలో ఎం అండ్ ఎం ట్రాక్టర్, ట్రక్, పాములపర్రులో బొలేరో వ్యాన్ దొంగిలించినట్టు వీరు వాంగూల్మం ఇచ్చారన్నారు. తూర్పుగోదావరి జిల్లా ఐ.పోలవరంలో కొమరగిరిలో ఎం అండ్ ఎం 475 ట్రాక్టర్, విజయవాడలోని పడమట స్టేషన్ పరిధిలోని నిడమానూరులో అశోక్ లైలాండ్ వ్యాన్‌ని వీరు చోరీ చేసినట్టు విచారణలో తేలిందన్నారు. శ్రీనివాసరావుపై రాజమహేంద్రవరం, విశాఖ జిల్లా నక్కపల్లి, కాకినాడ పరిధిలోని సర్పవరం స్టేషన్‌లలో, వీరబాబుపై నిడదవోలు, పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లలో కేసులున్నాయని చెప్పారు. చోరీ చేసిన వాహనాలను వీరిద్దరూ ఎవరికీ విక్రయించకుండా కాంట్రాక్ట్ పద్ధతిపై అద్దెకు తిప్పుతూ సొమ్ము చేసుకుంటున్నారని సీఐ నాయక్ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేయడంలో దేవరపల్లి ఎస్సై వాసు, సీసీఎస్ ఎస్సైలు కేవీ రమణ, ఎస్ఎస్ఎస్ పవన్‌కుమార్, ఆర్‌పీ విట్టల్, ఏఎస్సై ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌సీ వి.ఏడుకొండలు, పీసీలు డి.ప్రసాద్‌బాబు, బి.రామారావు, వై.సత్యానందం, బాబూరావు కీలకంగా వ్యవహరించారని చెప్పారు.




వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాయక్, ఎస్సైలు, వెనుక నిందితులు, పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

అంబేడ్కర్ విగ్రహ ధ్వంసంతో ఉద్రిక్తత



ద్వారకాతిరుమల గరుడాళ్వార్ కూడలిలో ఆందోళన చేస్తున్న దళితులు

దేవరపల్లి : ద్వారకాతిరుమలలో అంబేడ్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పాక్షికంగా ధ్వంసం చేయడంతో దళితులు ఆందోళనకు దిగారు. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. మూడు గంటలపాటు వాహన రాకపోకలను అడ్డుకోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. వివరాలిలా ఉన్నాయి. క్షేత్రంలో ఇటీవల జరిగిన రహదారి విస్తరణలో భాగంగా స్థానిక స్టేట్‌బ్యాంకు ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహాన్ని సమీపంలోని రామాలయం వద్దకు చేర్చారు. గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఈ విగ్రహాన్ని పడగొట్టి పాక్షికంగా ధ్వంసం చేశారు. శుక్రవారం ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దళితులు గరుడాళ్వార్ కూడలిలో ఆందోళన చేపట్టి, వాహన రాకపోకలు అడ్డుకున్నారు. ఎంపీపీ వి.ప్రసాద్, మాజీ సర్పంచ్ మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, ఎస్సై ఐ.వీర్రాజు ఆందోళనకారులతో చర్చించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గరుడాళ్వార్ కూడలిలోని రహదారిపై రింగ్‌ను ఏర్పాటు చేసి విగ్రహాన్ని ఉంచుతామని హామీ ఇవ్వడంతో దళితులు ఆందోళన విరమించారు. విగ్రహాన్ని రోడ్డుపై ఉంచి క్షీరాభిషేకం చేశారు. విగ్రహ ధ్వంసంపై కేసు నమోదు చేసి, ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు ఎస్సై వీర్రాజు చెప్పారు.

తోబుట్టువు ఇంటికి వెళుతూ తిరిగిరాని లోకాలకు..



వర్ధన్ మృతదేహం

కుక్కునూరు : మండలంలోని సీతారామనగరం గ్రామానికి చెందిన బద్దెపూడి వర్ధన్ (20) అనే యువకుడు తెలంగాణలోని అశ్వారావుపేట మండలం నందిపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. సీతారామనగరం గ్రామానికి చెందిన వర్ధన్ తన తల్లి సుజాతతో కలిసి టి.నరసాపురంలో ఉంటున్న తోబుట్టువు ఇంటికి బైక్‌పై బయలుదేరాడు. మార్గమధ్యంలో నందిపాడు వద్ద అటవీ ప్రాంతంలో బైక్ అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వర్ధన్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తల్లి సుజాత పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.

బాలుడిని మింగిన డ్రెయిన్

● ఏడాదిన్నర బాలుడు మృత్యువాత
● అత్తిలి మండలం బల్లిపాడులో ఘటన



బాలుడు మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

అత్తిలి : ముక్కుపచ్చలారని బాలుడిని కచ్చా డ్రెయిన్ మింగేసింది. అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో కచ్చా డ్రెయిన్‌లో పడి ఏడాదిన్నర వయసున్న కన్నూరి శ్యాంప్రసాద్ అనే బాలుడు మృతి చెందాడు. బల్లిపాడు గరువు ప్రాంతానికి చెందిన కన్నూరి నాగేశ్వరరావుకు 16 నెలల వయసున్న శ్యాంప్రసాద్ అనే కుమారుడు ఉన్నాడు. ఇంటి వద్ద ఆడుకుంటూ రోడ్డు పక్కన ఉన్న డ్రెయిన్‌లోకి బోర్లాపడ్డాడు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో బాలుడు బురదనీటిలో ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంటి పక్క వారు డ్రెయిన్‌లో బాలుడు పడి ఉండటాన్ని చూసి కుటుంబ సభ్యులకు చెప్పారు. వారు వచ్చి చూసేసరికి బాలుడు విగతజీవిగా మారాడు. చిన్నారి అకాల మరణంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. బాలుడి తండ్రి తాపీ పనిచేస్తుంటాడు. తల్లి గాయత్రి గృహిణి. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కుమారుడి మృతితో వీరి రోదనలు మిన్నంటాయి.

పండగ పూట విషాదం

తామర పూల కోసం చెరువులో దిగి యువకుడు మృతి

చింతలపూడి : పండగ రోజు విషాదం చోటుచేసుకుంది. వినాయక చవితి సందర్భంగా తామరపూల కోసం చెరువులో దిగిన యువకుడు ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన ఘటన చింతలపూడి మండలం తెలే సోమవరం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. తెలే సోమవరం గ్రామానికి చెందిన బోయ డానియేలు (21) అనే యువకుడు శుక్రవారం వినాయక చవితి సందర్భంగా తామర పూల కోసం గ్రామంలోని రాళ్ల చెరువులో దిగి మునిగిపోయాడు. గ్రామస్తులు, కుటుంబసభ్యులు చెరువు వద్దకు చేరుకుని గాలించగా మృతదేహం లభ్యమైంది. త్వరలో డానియేలుకు పెళ్లి చేయాలనుకున్నామని, ఈలోపు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు బోరుమన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చెరువులో నుంచి మృతదేహాన్ని బయటకు తీసుకువస్తున్న గ్రామస్తులు

పెంకుటింట్లో అగ్నిప్రమాదం

రూ.4.50 లక్షల ఆస్తి నష్టం

మొగల్తూరు: మొగల్తూరు మండలం రామన్నపాలెం పంచాయతీ జెట్టిపాలెంలో శనివారం వేకువజామున షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటింట్లో అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గవర కోటేశ్వరరావుకు చెందిన పెంకుటింట్లో చామకూరి వెంకటేశ్వరరావు కిరాణా దుకాణం, మరో వాటాలో కటకంశెట్టి రాంబాబు సిటీకేబుల్ కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నారు. శనివారం వేకువజామున 3 గంటల సమయంలో పెంకుటింట్లో నుంచి మంటలు ఎగసిపడటంతో స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక శాఖ అధికారి అప్పారావు సిబ్బందితో అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేశారు. అప్పటికే మంటలు వ్యాపించడంతో కిరాణా దుకాణం, కేబుల్ రూమ్‌లు కాలిబూడిదయ్యాయి. సుమారు రూ.4.50 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణంగా భావిస్తున్నారు. తహసీల్దార్ శ్రీపాద హరినాథ్ తదితరులు బాధితులను పరామర్శించారు.




జెట్టిపాలెంలో దగ్ధమైన పెంకుటింటి పైకప్పు, (అంతరచిత్రం) కాలిబూడిదైన సిటీ కేబుల్ సామగ్రి

చెరువులో దిగి వ్యక్తి మృతి

పెదవేగి రూరల్: గేదెల కోసం చెరువులోకి దిగిన వ్యక్తి మృత్యువాత పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలోని కొత్తగుంట చెరువులో శనివారం గేదెల కోసం కొత్తపల్లి వెంకన్న (35) అనే వ్యక్తి దిగి కన్నుమూశాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై దాడి

రూ.1.50 లక్షలు, మూడు బైక్‌లు, కారు స్వాధీనం

లింగపాలెం : లింగపాలెం మండలం కల్యాణంపాడులో పేకాట స్థావరంపై ధర్మాజీగూడెం పోలీసులు గురువారం వేకువజామున ఆకస్మిక దాడి చేశారు. శనివారం ధర్మాజీగూడెం ఎస్సై వి.క్రాంతికుమార్ విలేకరులతో మాట్లాడుతూ కల్యాణంపాడులో పేకాట శిబిరంపై దాడి చేసి 10 మందిని అరెస్ట్ చేశామన్నారు. వారి నుంచి రూ.1,54,350, మూడు మోటార్‌సైకిళ్లు, కారును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

గణేష్ జోష్



తణుకు కొచ్చెర్లకోటవారి వీధిలో కొలువైన 21 అడుగుల భారీ గణనాథుడు

జిల్లాలో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చతుర్థిని శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య కూడళ్ల వద్ద గణేశుడి విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈసారి భక్తులు మట్టి ప్రతిమలపై ఎక్కువ మక్కువ చూపారు.



సిద్ధాంతంలో నవధాన్యాలతో..



చాగల్లులో వర్తక సంఘం ఆధ్వర్యంలో..




దేవరపల్లిలో 54 కిలోల లడ్డూ ప్రసాదం



నరసాపురంలోని రుస్తుంబాదలో..



తీపర్రులో సరస్వతీ అలంకారంలో..



చాగల్లు తెలగ సంఘం ఆధ్వర్యంలో..



భీమవరంలో విద్యాగణపతిగా..



తాడేపల్లిగూడెంలో ..



రాచూరి పూజిత, చింతలపూడి




ఆర్.శ్రావ
భీమదో



కె.సింధు, జంగారెడ్డిగూడెం



ఆర్.బాలరాఘువేంద్ర , తణుకు



బీహెచ్ లలిత మహాలక్ష్మి, భీమవరం



చైతన్య, ద్వారకాతిరుమల



కేఎన్వీకే పృథ్వి, ఉండి

నోహరా..
ందనం



కె.ఉమాదేవి, సమిశ్రగూడెం

‘సాక్షి’,
శుభమ్ గ్రాండ్ షోరూమ్
సంయుక్తంగా నిర్వహించిన ‘మట్టి
మేలు తలపెట్టవోయ్’ లక్కీడిప్ కార్యక్రమా
నికి పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది.
జిల్లా నలుమూలల నుంచి మట్టి
ప్రతిమలతో పెద్ద సంఖ్యలో
సెల్ఫీలు దిగి పంపించారు.
వచ్చిన వాటిలో కొన్ని..

ణి,
లు





ఎ.శివకిరణ్, ఏలూరు



పి.సంతోష్‌కుమార్, ఏలూరు



పి.సుబ్రహ్మణ్యం, భీమవరం



సూర్యహరిప్రసాద్, ఆచంట





వై.సందీప్‌తేజ, ఉండి



వంశీ, భీమవరం



టి.షాలినిదేవి, పాలకొల్లు



ఎం.శ్రావ్య, భీమవరం



ఎస్.నిఖిల్, దొండపాడు,ఏలూరు



ఎం.శ్రీనివాస్, తణుకు



ఎం.కృష్ణకుమారి, ఇరగవరం



ఎం.చిరంజీవి, యర్నగూడెం



ఎన్.కృష్ణమూర్తి, కాళ్ల

ఉపాధి కూలీలకు చదువు

• వయోజన విద్య ద్వారా ప్రత్యేక కార్యక్రమం • అధికారులతో సమీక్షించిన కలెక్టర్ భాస్కర్

ఏలూరు (మెట్రో) :

జిల్లాలో సుమారు 11 లక్షల మంది ఉపాధి హామీ కూలీలను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వారికి మార్చిలో పరీక్ష నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ చెప్పారు. శనివారం ఉదయం డీఆర్‌డీఏ, మెప్మా ద్వారా చేపట్టే పథకాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక స్థాయిలో అసలు విద్య లేనివారికి వయోజన విద్య ద్వారా విద్య నేర్పించేందుకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. జిల్లాలో ఉన్న సుమారు 11 లక్ష మంది ఉపాధి హామీ కూలీల వివరాలు నమోదు చేయాలని డ్వామా పీడీ వెంకటరమణను ఆదేశించారు. బ్యాంకు లింకేజీ రూ.260 లక్షలు పైబడి వసూలు చేయాల్సి ఉండగా కేవలం రూ.42 లక్షలే వసూలు చేయడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గణపవరం, పెంటపాడు, నరసాపురం, తాళ్లపూడి, తాడేపల్లిగూడెం వంటి మండలాల్లో నిర్దేశించిన టార్గెట్ కంటే తక్కువ వసూలు చేశారని, ఈ అంశాన్ని ప్రతి వారం సమీక్షించినా పురోగతి ఉండటం లేదని అన్నారు. వచ్చే వారం నాటికి నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయకుంటే జీతాల నుంచి రికవరీ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసులు, డ్వామా పీడీ ఎం.వెంకటరమణ, మెప్మా పీడీ ప్రకాశరావు, వయోజన విద్య డీడీ రత్నకుమార్ పాల్గొన్నారు.

కొవ్వూరు, సిద్ధాంతం రేవుల అభివృద్ధికి టెండర్లు

కొవ్వూరు, సిద్ధాంతం రేవుల అభివృద్ధికి వచ్చేవారం కల్లా టెండర్లు పిలవాలని కలెక్టర్ భాస్కర్ పర్యాటక శాఖాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం జిల్లా పర్యాటకాభివృద్ధిపై నిర్వహించిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. సిద్ధాంతం, కొవ్వూరులలో పర్యాటకులకు వసతులు కల్పించే పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతి లభించిందని, వచ్చే సమావేశం నాటికి టెండర్లు పిలిచి ఖరారు చేయాలని పర్యాటకశాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిధులు విడుదల చేశామన్నారు. పోలవరం, దొంగరావిపాలెం, యలమంచిలిలంక, పెదమల్లం ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి తీరుపై పర్యాటక శాఖ డైరెక్టర్ భీమాశంకరరావును ప్రశ్నించారు. సమావేశంలో సెట్‌వెల్ సీఈఓ కె.శ్రీనివాసులు, టెరిటోరియల్ డీఎఫ్ఓ శ్రీనివాస్, సాయిబాబా, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



సాగునీటి ప్రాజెక్టుల పనుల ప్రగతి తీరుపై సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్

ఆర్‌అండ్‌ఆర్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

ఏలూరు (మెట్రో) : పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు అంశాలపై అధికారులతో ఆయన సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నిర్మించే గృహాల నిర్మాణం వెంటనే చేపట్టి, త్వరితగతిన కొత్త గృహాల్లోకి వారు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా 5 కాలనీల నిర్మాణాలకు సంబంధించి రూ.125 కోట్లు మంజూరు చేసినట్టు కలెక్టర్ చెప్పారు. పట్టణ పేదల గృహ నిర్మాణ పథకం ద్వారా నిర్మించనున్న ఇళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిడదవోలు, భీమవరం, నర్సాపురం, భీమవరం ఆకివీడు మధ్య రైల్వే డబ్లింగ్ పనులకు సంబంధించి భూసేకరణ పూర్తి చేసి అప్పగించామని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నర్సాపురం, భీమవరం రహదారి వెడల్పు పనులకు సంబంధించి భూసేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు, అదనపు జాయింట్ కలెక్టర్ ఎంహెచ్ షరీఫ్, డీఆర్ఓ కె.హైమావతి, భూసేకరణ ప్రత్యేక కలెక్టర్ భానుప్రసాద్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ఇ.శ్రీనివాస్, ఆర్డీఓలు లవన్న, శ్రీనివాసరావు, చక్రధరరావు, అధికారులు పాల్గొన్నారు.

గీత కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న కల్లు గీత కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి జుత్తిగ నర్సింహమూర్తి

భీమవరం : రాష్ట్ర ప్రభుత్వం రుణాల పేరుతో గీత కార్మికులను మోసం చేస్తోందని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జుత్తిగ నర్సింహమూర్తి విమర్శించారు. శనివారం భీమవరం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన భీమవరం డివిజన్ గీత కార్మికుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లు గీత పారిశ్రామిక సహకార, ఆర్థిక సంక్షేమ సంస్థ ద్వారా రాష్ట్రంలోని గీత కార్మికులకు 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇస్తున్నామని జులై 16న ప్రకటన చేశారన్నారు. కానీ దరఖాస్తు చేసుకునేందుకు నెల రోజులుగా సంబంధిత వెబ్‌సైట్ ఓపెన్ కావడం లేదన్నారు. గీత కార్మికులకు రుణాలివ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే తక్షణం వెబ్‌సైట్ ఓపెన్ చేసేందుకు కృషి చేయాలన్నారు. గుర్తింపుకార్డుల ఆధారంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి రూ.2 లక్షల రుణం ఇవ్వాలన్నారు. పథకాల పేరుతో గీత కార్మికులను మోసం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. చింతపల్లి చిన వీరాస్వామి, చిటికెన జయ, పాలా కృష్ణ, రాముడు, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గరగపర్రు దళితుల దీక్షలు

పాలకోడేరు : గరగపర్రు దళితుల సమస్య పరిష్కారానికి సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్టు గరగపర్రు ఉద్యమ పోరాట కమిటీ తెలిపింది. శనివారం గరగపర్రు దళితవాడలో నిర్వహించిన కమిటీ సమావేశం ఎరిచర్ల రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోరాట నాయకులు గొర్ల రామకృష్ణ మాట్లాడుతూ వెలికి గురైన దళితవాడలో సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చిన కలెక్టర్, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రతిష్టించమని చెప్పినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెలికి గురైన మిగిలిన 84 కుటుంబాలకు రూ.లక్షచొప్పున నష్టపరిహారం, ప్రతి కుటుంబానికి భూమి, ఆయా కుటుంబాల్లో 10వ తరగతి పై బడి చదువుకున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. మృతుడు యాకోబు కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు కె.క్రాంతిబాబు, విప్పర్తి ప్రసాద్, పోరాట నాయకులు దత్తాల మార్క్, కె.ఆనందరావు, సులోమాన్, సౌభాగ్యం, మార్తమ్మ పాల్గొన్నారు.

కార్మికులకు మద్దతుగా 29 నుంచి ధర్నాలు

ఏలూరు (సెంట్రల్) : చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు చెల్లించాల్సిన 10 నెలల బకాయి జీతాలు తక్షణం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడారు. కార్మికుల ఆందోళనకు మద్దతుగా ఈనెల 29, 30 తేదీల్లో జిల్లాలోని 48 మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని వెల్లడించారు. బకాయి జీతాల కోసం కార్మికులు ఆందోళన చేస్తున్నా జిల్లాకు చెందిన మంత్రి చొరవ చూపకపోవడం దారుణమన్నారు. నాయకులు కె.రాజా రామ్మోహన్‌రాయ్, సీహెచ్ బాబురావు, ఆర్.సత్యనారాయణ, బి.వాసు, కర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆ పోస్టులను గిరిజనులతోనే భర్తీ చేయాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : ఏజెన్సీ ఏరియాల్లోని పాఠశాలల్లో పోస్టులన్నింటిని ఏజెన్సీ ప్రాంత గిరిజనులతోనే భర్తీ చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి శనివారం ఒక ప్రకటనలో కోరారు. 2000 సంవత్సరంలో విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 3, 2017లో విడుదల చేసిన ఆర్‌సీ 1932 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మంజూరైన ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ నూరుశాతం ప్రమోషన్లు, షెడ్యూల్ ట్రైబ్‌తోనే భర్తీ చేయాలని కోరుతూ డీఈఓ ఆర్ఎస్ గంగాభవానీకి వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు.

రేపు బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమావేశం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించనున్నట్టు ఆ సంస్థ జనరల్ మేనేజర్ కేఎస్ వరప్రసాద్ శనివారం తెలిపారు. సోమవారం భీమవరం, ఏలూరు, జంగారెడ్డిగూడెం, నిడదవోలు, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, తణుకు డివిజన్లలో ఆయా డివిజనల్ ఇంజినీర్ కార్యాలయాల వద్ద వినియోగదారులు తమ సమస్యలపై అధికారులను కలవవచ్చన్నారు.

ఇకపై ఆఫ్‌లైన్‌లోనూ ఫ్యాన్సీ నెంబర్లు

మంత్రి కేఎస్ జవహర్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్న ఫ్యాన్సీ నెంబర్లను ఇకపై ఆఫ్‌లైన్ విధానంలో కూడా పొందేందుకు వెసులుబాటు కల్పించినట్టు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్ జవహర్ తెలిపారు. స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో శనివారం తన కొత్త వాహనం రిజిస్ట్రేషన్ కోసం మంత్రి స్వయంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానంలో ఫ్యాన్సీ నెంబర్లు రిజిష్టరు చేసుకోగా మిగిలిన ఫ్యాన్సీ నెంబర్లను ఆఫ్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునే అవకాశాన్ని రవాణా శాఖ కల్పించేలా కృషి చేశానన్నారు. ఉప రవాణా కమిషనర్ ఎస్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రజావసరాలు దృష్టిలో ఉంచుకుని మంత్రి జవహర్ ఇచ్చిన సూచన మేరకు ఆఫ్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు వివరించారు. అనంతరం అధికారులతో సమీక్షిస్తూ రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ లక్ష్యం కింద రూ.232.95 నిర్దేశించగా జూలై నెలాఖరు వరకూ రూ.78.83 కోట్ల ఆదాయం తీసుకురావడం అభినందనీయమన్నారు. 2016లో 962 రోడ్డు ప్రమాదాలు జరుగగా 2017లో ఇప్పటి వరకూ 998 ప్రమాదాలు జరిగి 368 మంది మరణించడం దురదృష్టకరమన్నారు. ఉపరవాణా కమిషనర్ ఎస్.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ గత నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ దాడుల్లో 2508 కేసులు నమోదు చేశామని మంత్రికి వివరించారు. రహదారి భద్రతపై కరపత్రాలు, పుస్తకాలు రూపొందించి అన్ని పాఠశాలలకు పంపామన్నారు. రవాణాశాఖ పరిపాలనాధికారి బీఆర్‌కే పెద్దిరాజు, ఎంవీఐ, ఏఎంవీఐలు పాల్గొన్నారు.



ఉప రవాణా శాఖ కార్యాలయంలో కొత్త వాహన రిజిస్ట్రేషన్‌కు డిజిటల్ సంతకం చేస్తున్న మంత్రి జవహర్

ఐటీఐ దరఖాస్తుల స్వీకరణ రేపటితో ఆఖరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : ప్రభుత్వ డీఎల్టీసీ, ఐటీసీల్లో మూడో దశ ప్రవేశాల కోసం ఈ నెల 28వ తేదీతో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగుస్తుందని పారిశ్రామిక శిక్షణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ బి.శివ సత్యసాయి వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు ఫారాలను రూ.10 చెల్లించి తీసుకోవాలని, ఇతర వివరాలకు 08812-297110, 73868 85679 నెంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

పనిచేసే చోట నివాసం ఉండకుంటే జీతాలు కట్

ఏలూరు (మెట్రో) : పనిచేసే చోట నివాసం ఉండని మండల విద్యాశాఖాధికారుల జీతాలు నిలిపేస్తామని జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ హెచ్చరించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో విద్యాశాఖాధికారులతో ఆయన సమీక్షించారు. డీఈవో అనుమతి లేనిదే ప్రధానోపాధ్యాయులు హెడ్‌క్వార్టర్‌ను వదిలి వెళ్లడానికి వీల్లేదని కలెక్టర్ చెప్పారు. డీఈవో ఆర్ఎస్ గంగాభవానీ, ఎస్ఎస్ఏ పీవో బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లకు చర్యలు తీసుకోండి

జిల్లాలోని పంచాయతీల్లో ఇంటి పన్నులను నిర్దేశించిన కాలంలో వసూలు చేసేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భాస్కర్ ఈఓఆర్‌డీలను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఈఓఆర్‌డీలు, పంచాయతీ విస్తరణాధికారులు, డీఎల్‌పీఓలతో ఆయన సమీక్షించారు. పంచాయతీల పరిధిలో గ్రామాల్లో వారానికి కనీసం ఐదు శాతం ఇంటిపన్నులు వసూలు చేసేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మురుగుపోయేందుకు మార్గనిర్దేశనం

భీమవరం, తణుకు ప్రాంతాల్లో పరిశ్రమల నుంచి వచ్చే వేస్ట్‌వాటర్, మున్సిపాలిటీల నుంచి వచ్చే మురుగునీరు బయటకు పోయేందుకు వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సమీక్షలో కలెక్టర్ మాట్లాడారు. పరిశ్రమల నుంచి వచ్చే వేస్ట్ వాటర్ వేరుగా, మున్సిపల్ పట్టణాల్లో నివాసిత ప్రాంతాల్లో వచ్చే మురుగునీరు పోయేందుకు వేరుగా మరొకటి వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. యనమదుర్రు కాలువ పొల్యూషన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

దీని సిగదరగ

తణుకు :

- దేశంలోనే జిల్లా నుంచి అత్యధికంగా తలనీలాల ఎగుమతులు
- కిలో రూ.3 వేలు పలుకుతున్న ధర
- ఏటా రూ.1,000 కోట్ల టర్నోవర్

తలవెంట్రుకతో సమానం అంటే ఒకప్పుడు మనిషి ఉన్నతిని దిగజార్చి మాట్లాడటం... మరి ఇప్పుడు తలవెంట్రుక అంటే బంగారంగా పరిగణిస్తున్నారు... నల్ల బంగారంగా పేరొందిన తలనీలాలు(కేశాల) ఎగుమతికి జిల్లా పెట్టింది పేరు. అంతర్జాతీయ మార్కెట్‌లో జిల్లా హెయిర్ ఇండస్ట్రీ ప్రముఖంగా నిలుస్తోంది. దేశంలోనే మన జిల్లా తలనీలాల ఎగుమతికి అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాదుతో పాటు జిల్లా నుంచే అత్యధికంగా కేశాల ఎగుమతి జరుగుతోంది. జిల్లాలోని ఏలూరు, తణుకు, కొవ్వూరు ప్రాంతాల్లో సుమారు 20 వరకు హెయిర్ ఇండస్ట్రీలు ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో సుమారు 25 వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. జుట్టు ఉత్పత్తిలో తణుకు పట్టణానికి చెందిన ఇండియన్ హెయిర్ ఇండస్ట్రీ గతంలో పలు పర్యాయాలు జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న సందర్భాలు ఉన్నాయి. తలనీలాల ఎగుమతిలో కేవలం జిల్లాలోనే ఏటా రూ.వెయ్యి కోట్ల టర్నోవర్ జరుగుతుందంటే జుట్టుకు ఎంత ప్రాధాన్యం ఉందో అర్థమవుతోంది. మన దేశం నుంచి ఎగుమతి అవుతున్న కేశాల్లో 75 శాతం జిల్లా నుంచే ఉండటం విశేషం.

ఇంటింటి సేకరణతోనే..

సాధారణంగా ఇంట్లో మహిళలు తల దువ్వుకున్న సమయంలో ఎంతో కొంత జట్టు రాలిపోతుంటుంది. ఇలా రాలిన జట్టును ప్రత్యేకంగా భద్రపర్చుతుంటారు. ఇలా భద్రపరచిన జట్టును కొన్ని వర్గాల ద్వారా సేకరించిన డీలర్లు మార్కెట్‌లో కిలో రూ.3 వేలకు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ ఇండస్ట్రీలకు విక్రయిస్తుంటారు. అంతేకాకుండా తలనీలాలను ఆయా పుణ్యక్షేత్రాల్లోని కేశఖండనశాలల నుంచి సేకరిస్తుంటారు. ప్రాసెసింగ్ ఇండస్ట్రీల్లో వీటిని శుభ్రపరచి గ్రేడ్లుగా విభజించి చైనా, అమెరికా, యూరప్, ఆఫ్రికా వంటి దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ప్రధానంగా రాష్ట్రంలోని తిరుపతి, విజయవాడ, వేములవాడ, యాదగిరిగుట్ట, శ్రీశైలం, సింహాచలం పుణ్యక్షేత్రాల నుంచి ఏటా తలనీలాలను సేకరిస్తుంటారు. అయితే కేవలం 5 శాతం మాత్రం ఇలా పుణ్యక్షేత్రాల నుంచి సేకరిస్తుండగా మిగిలినదంతా ఇంటింటి నుంచి సేకరించినదే కావడం విశేషం. అయితే గతంలో ఇలా సేకరిస్తున్న చిన్న వర్తకులపై సేల్స్‌టాక్స్ పేరుతో అధికారులు వేధింపులకు గురి చేయడంతో ఈ ప్రభావం ఎగుమతులపై పడింది. ముఖ్యంగా రైలు, బస్సు మార్గాల ద్వారా తరలించే చిరువ్యాపారులను పన్ను పేరుతో ఇబ్బందులకు గురి చేసేవారు. ప్రస్తుతం జీఎస్టీ ప్రభావంతో అధికారుల వేధింపులు కొంతవరకు తగ్గాయని పలువురు చెబుతున్నారు.



సేకరించిన తల నీలాలను ప్రాసెసింగ్ చేస్తున్న కార్మికులు

ముడిసరుకు ఎగుమతులు నిలిపేయాలి



తల నీలాల ఎగుమతిలో అంతర్జాతీయస్థాయిలో జిల్లా ప్రఖ్యాతి గాంచింది. రెండేళ్లుగా చోటు చేసుకుంటున్న పరిణామాల వల్ల హెయిర్ ఇండస్ట్రీ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థంగా మారుతోంది. గతంలో ముడిసరుకు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసేవాళ్లం. ప్రస్తుతం చైనా దేశం నేరుగా ముడి సరుకును కొనుగోలు చేసి స్వయంగా ప్రాసెసింగ్ చేసి ఎగుమతులు ప్రారంభించింది. దీంతో ఇక్కడి వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చైనాకు ముడిసరుకు ఎగుమతులు నిలిపివేయడం ద్వారానే ఇక్కడి ప్రాసెసింగ్ ఇండస్ట్రీలకు మనుగడ ఉంటుంది.

– వంక రవీంద్రనాథ్, ఇండియన్ హెయిర్ ఇండస్ట్రీస్ అధినేత, తణుకు

మహిళల కేశాలకు డిమాండ్

ఇంటింటి నుంచి సేకరించిన జుట్టుతో పాటు ఆలయాల్లో కేశఖండనశాలల ద్వారా వచ్చిన జుట్టును వివిధ దశల్లో ప్రాసెసింగ్ చేస్తారు. మొదటి రకం స్పెషల్ గ్రేడ్, అలాగే గ్రేడ్ –1, 2, 3లుగా మార్కెట్‌లో విక్రయిస్తారు. అయితే మార్కెట్‌లో మహిళల కేశాలకు ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఆఖరి గ్రేడ్ రకం పురుషుల జుట్టు. స్త్రీల జుట్టు ఎక్కువగా విగ్గుల తయారీకి వాడతారు. అలాగే పురుషుల జుట్టును ఆగ్రో కెమికల్స్‌లో వినియోగిస్తారు. గతంలో క్రైస్తవులు, చైనా, థాయిలాండ్ దేశస్తులు వారి ఇష్ట దైవాలకు మొక్కుబడిగా కేశాలను సమర్పించే వారు కాదు. అయితే గత కొన్నాళ్లుగా వీరు కూడా మొక్కుబడులు చెల్లిస్తుండటమే భారతదేశపు ఉత్పత్తులపై ప్రభావం చూపడానికి గల కారణమని వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. భారతదేశం నుంచి చైనా, హాంకాంగ్‌లకు ఎగుమతి అయిన కేశాలు అక్కడి నుంచి ప్యారిస్, ఇంగ్లాండ్, రష్యా, అమెరికా వంటి 172 దేశాలకు చేరుతుంది. వాటితో అక్కడ తయారయ్యే విగ్గులను సినీ పరిశ్రమల వారు ఎక్కువగా వినియోగిస్తున్నారు.



చైనా విధానంతో సంక్షోభం

ఏడాది వరకు జోరుగా సాగిన వ్యాపారం ప్రస్తుతం డీలా పడటంతో వ్యాపారులు అయోమయంలో పడ్డారు. కేశాలకు గతంలో ఉన్న ధర లేకపోవడానికి ప్రధాన కారణం మన దేశం నుంచి చైనా దేశం ఎగుమతులను నిలిపివేయడమే. రెండేళ్ల క్రితం వరకు చైనా మార్కెట్ ఏడాదికి 100 టన్నుల జుట్టును మన దేశం నుంచి కొనుగోలు చేసేదని వ్యాపారులు చెబుతున్నారు. అయితే ఇప్పుడు చైనా కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేసిందని, అందుకే నిల్వలు పెరిగి ధర పతనమైందని అంటున్నారు. అయితే కొన్ని ఆంక్షలతో చైనా కేశాలను కొనేందుకు ముందుకొచ్చినప్పటికీ.. ఆ ఆంక్షలకు లోబడి వ్యాపారం చేసే ధీమా ఇండస్ట్రీ యజమానుల్లో లేదు. కోట్ల రూపాయల సరుకును కొనుగోలు చేసిన చైనా 6 నెలల తరువాతే సొమ్ములను చెల్లిస్తామన్న ఆంక్షలు అంతర్జాతీయ మార్కెట్‌లో జుట్టు ఎగుమతులకు ఆటంకమవుతోంది. దీంతో గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లో జుట్టుకున్న డిమాండ్ బాగా తగ్గింది. అంతర్జాతీయ సంక్షోభంతో పాటు యూరోప్ దేశాల్లో ఆర్థిక మాంద్యం ప్రభావం ఎగుమతులపై పడింది. ఇదిలా ఉంటే ముడి సరుకును ఇక్కడి నుంచి నేరుగా చైనా కొనుగోలు చేసి అక్కడే ప్రాసెసింగ్ చేయడంతో వ్యాపారులకు చిక్కులు ఎదురవుతున్నాయి. వంద గ్రాముల జుట్టును ప్రాథమికంగా ప్రాసెస్ చేయడానికి ఇక్కడ రూ.300 ఖర్చు అవుతుంటే... బర్మాలో రూ.60 ఖర్చు అవుతోంది. దీంతో చైనా వ్యాపారుల నుంచి నేరుగా ముడి సరుకును కొనుగోలు చేసి బర్మాకు ఎగుమతి చేస్తోంది.

మెటీరియల్ లేదు.. పరీక్షలకు పిలుపు

- ఆవేదనలో ఎస్‌యూ దూరవిద్య విద్యార్థులు
- హాల్ టికెట్లతో నిరసన



పట్టణంలో హాల్ టికెట్లు అందుకున్న విద్యార్థుల నిరసన

తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్) : శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ (ఎస్‌యూ)డైరెక్టర్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో వివిధ కోర్సులకు సంబంధించి అభ్యసించుటకు 2016–17 సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 28 నుంచి పరీక్షలు. కాగా పరీక్ష ఫీజులు ఎప్పుడో కట్టినా నేటికీ స్టడీ మెటీరియల్ అందలేదని విద్యార్థులు జోసఫ్, ఉదయభాస్కర్, బాబా షరీఫ్, విశ్వనాథం, కె.రాంబాబు, సీహెచ్ నారాయణరావు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హాల్ టికెట్లు అందుకున్న తర్వాత పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2016–17కు సంబంధించి వివిధ కోర్సులకు గాను ఫిబ్రవరిలో టర్మ్ ఫీజు కట్టినట్టు తెలిపారు. కట్టిన వెంటనే స్టడీ మెటీరియల్ ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదన్నారు. అనంతరం జూలైలో పరీక్ష ఫీజులు కట్టినట్టు తెలిపారు. కొంతమందికి స్టడీ మెటీరియల్ అందిందని, చాలామందికి మెటీరియల్ అందలేదన్నారు. బీఎస్సీ, బీకాం, కంప్యూటర్, ఎంబీఏ, ఎంకాం, ఎంఏ ఇంగ్లిషు, ఎంఎస్సీ కెమిస్ట్రీ, హిస్టరీ తదితర గ్రూపులకు చాలా వరకు రాలేదన్నారు. మెటీరియల్ లేకుండా ఎలా చదువుతామని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాక పరీక్షలు నాలుగు రోజులు ఉండగా వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు పెట్టారని, సుమారు 10 రోజులు ముందు హాల్ టికెట్లు అందుబాటులో ఉంచాల్సి ఉందన్నారు. సరైన మెటీరియల్ లేకుండా 180 మంది విద్యార్థులం పరీక్షలు ఎలా రాస్తామని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇటువంటి ఇబ్బందులు ఏర్పడితే ఏపీ, తెలంగాణ సంయుక్త గవర్నర్ నరసింహన్‌కు వినతిపత్రం పంపినట్టు చెప్పారు. యూనివర్సిటీ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని విద్యార్థులు కోరారు. దీనిపై యూనివర్సిటీ తరపున దూర విద్యా కేంద్రాన్ని నిర్వహిస్తున్న స్థానిక జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ కో–ఆర్డినేటర్‌ను దత్తు వెంకటేశ్వరరావును ఫోన్‌లో వివరణ కోరగా యూనివర్శిటీ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం పరీక్షలు ఈ నెల 28 నుంచి జరుగుతాయన్నారు. హాల్ టికెట్లు అందిస్తున్నామని తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల ఆందోళన



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

ఏలూరు (సెంట్రల్) : అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ వద్ద శనివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్ర శనివారం నగరానికి చేరింది. ఆశ్రం ఆస్పత్రి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడేళ్లుగా లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితులు పోరాటం చేస్తున్నా చంద్రబాబు ఏమాత్రం స్పందనలేకుండా వ్యవహరిస్తోందన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చైతన్యయాత్ర సెప్టెంబర్ 17 నాటికి ముగిస్తుందని, ఈలోగా ప్రభుత్వం స్పందించాలని, లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా నాయకులు డేగా ప్రభాకర్, నరసింహరావు, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుడు యు.వెంకటేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు యు.యేషయ్య, పి.అన్నారావు, టి.రాంబాబు, బి.రామకృష్ణ, వై.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

ఏలూరు (సెంట్రల్) : నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అటువంటి బాలలను సన్మార్గంలో నడిపించి సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలని పోలీసు అధికారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సునీత సూచించారు. స్థానిక న్యాయ సేవాసదన్‌లో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాలల సంరక్షణాధికారులు, బాలల సంరక్షణ సంస్థ, స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులకు బాలల హక్కులపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సునీత మాట్లాడుతూ బాలలను సమాజానికి ఉపయోగపడే ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని, అనాథ, సమాజ నిరాదరణకు గురైన బాలలపై పోలీసు అధికారులు దురుసుగా ప్రవర్తించకుండా వారిపై ప్రేమతో వ్యవహరించాలన్నారు. వారిని సన్మార్గంలో నడిపించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గోపి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షించేందుకు ప్రత్యేక చట్టాలు రూపొందాయని, వాటిపై పోలీసులు, బాలల సంరక్షణ కోసం కృషి చేస్తోన్న ప్రతినిధులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శైలజ, న్యాయమూర్తులు సి.రమాదేవి, ఏఆర్ ఏఎస్పీ మహేష్‌కుమార్, డీఎస్పీలు గోగుల వెంకటేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, సీఐ ఉడత బంగార్రాజు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ప్రశంసనీయం



ఎస్వీకేపీ కళాశాల గణిత అధ్యాపకులు కవితాకుమారిని సత్కరిస్తున్న తెలుగు విభాగ అధిపతి రామ్మోహనరావు

పెనుగొండ : సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర అభినందనీయమని పెనుగొండ ఎస్వీకేపీ కళాశాల తెలుగు విభాగాధిపతి రంకిరెడ్డి రామ్మోహనరావు అన్నారు. మహిళా సమానత్వ దినోత్సవం, మదర్ థెరిస్సా జయంతి వేడుకలు కళాశాలలో శనివారం నిర్వహించారు. థెరిస్సా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కళాశాల గణిత అధ్యాపకులు వి.కవితాకుమారిని సత్కరించారు. అమెరికాలో పురుషులతో సమానంగా స్త్రీలకు ఓటు హక్కు కల్పించిన సందర్భంగా మహిళా సమానత్వ దినోత్సవం పాటిస్తున్నారన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి కేవీ సురేష్ బాబు మాట్లాడుతూ భారత్‌లో స్థిరపడి పేదలకు, కుష్టు వ్యాధి గ్రస్తులకు విశేష సేవలందించిన ఘనత మదర్ థెరిస్సాకు దక్కుతుందన్నారు. ఎం.రాజ్యలక్ష్మి, పి.మల్లీశ్వరి, జి.జ్యోతి, ఎ.వాసవి, టి.కస్తూరి, వైవీవీ అప్పారావు, ఎస్.శ్రీనివాసరావు, సీఎస్ ఆనంద్‌కుమార్, కార్యాలయ ఇన్‌చార్జి పి.వెంకన్న పాల్గొన్నారు.

చినమల్లం సర్పంచ్‌కు మాతృ వియోగం

పెనుగొండ : చినమల్లం సర్పంచ్ కుడుపూడి సూర్యభాస్కరరావు మాతృమూర్తి వెంకాయమ్మ(88) శుక్రవారం రాత్రి మృతి చెందారు. నాలుగునెలలుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. వెంకాయమ్మ మృతికి మంత్రి పితాని సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు రొంగల రవికుమార్, ఎంపీపీ పల్లి జూలీసురేఖ, వైస్ ఎంపీపీ ఛీకట్ల భారతి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కేతా సత్తిబాబు, దేవ, సిద్ధాంతం, ములపర్రు సర్పంచ్‌లు వెలిచేటి బాబూ రాజేంద్ర ప్రసాద్, బిరుదగంటి రత్నరాజు, కడలి మంగా దేవి, మాజీ సర్పంచ్ ఉండవల్లి సత్యనారాయణ, కట్టా చినశ్రీను సంతాపం వ్యక్తం చేశారు.

కాపుల కాగడాల ప్రదర్శన

ఆచంట : కాపులను బీసీ జాబితాలో చేర్చాలని, ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పెనుమంచిలి గ్రామంలో కాపులు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కాపు సంఘం కార్యవర్గ సభ్యుడు గణేశుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపులను బీసీ జాబితాలో చేరుస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని, దానిని అమలు చేయాలని కోరుతుంటే కాపులపై పోలీసు కేసులు పెట్టించి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా హామీ అమలు చేయకపోతే గత్యంతరం లేని పరిస్థితుల్లో కాపులు ఆందోళనకు దిగారని అన్నారు. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ శాంతియుతంగా పాదయాత్ర చేపడితే అనుమతులు ఇవ్వకుండా నిర్బంధిస్తున్నారని అన్నారు. కాపులను అగణదొక్కే చర్యలకు పాలపడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్న చంద్రబాబుకు గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. కాపు సంఘం నాయకులు గణేశుల పెద్దిరాజు, నిమ్మకాయల సుబ్బయ్య, బోడపాటి చంద్రరావు, చామన శ్రీనివాసు, అన్నమనీడి పేర్రాజు, ఏడుకొండలు పాల్గొన్నారు.

పెదగోపురంలో హైకోర్టు జడ్జి పూజలు



హైకోర్టు జడ్జి వి.శివశంకరం, న్యాయమూర్తులకు ఆశీర్వచనం అందజేస్తున్న పండితులు

పాలకొల్లు అర్బన్ : పంచారామ క్షేత్రం పాలకొల్లులో క్షీరారామలింగేశ్వరస్వామిని శనివారం హైకోర్టు జడ్జి వి. శివశంకర్ దర్శించుకున్నారు. ఆయనతో పాటు హైకోర్టు న్యాయవాది ఎస్వీఆర్ సుబ్రహ్మణ్యం, నరసాపురం అదనపు జిల్లా జడ్జి నరసింహరావు, సబ్ జడ్జి శేషాచార్యులు, పాలకొల్లు జూనియర్ సివిల్ జడ్జి బి.విజయలక్ష్మి స్వామివారిని దర్శించుకున్నారు. సీఐలు కోలా రజనీకుమార్, బి.కృష్ణకుమార్, న్యాయవాదులు దొంగ సుబ్రహ్మణ్యం తదితరులు వారి వెంట ఉన్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

కాలుష్యం కోరల్లో వడలి చెరువు

పెనుగొండ :

తొలుత గ్రామానికి దాహార్తిని తీర్చి, అనంతరం పశువుల చెరువుగా మారి పంచాయతీకి ఆదాయాన్ని తెచ్చిన గ్రామం మధ్యలోని చెరువు నేడు కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. వడలిలో పంచాయతీ కార్యాలయానికి, ఉన్నత పాఠశాలకు చేర్చి సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో చెరువు వ్యాపించి ఉంది. దీనిని కొన్నేళ్ల క్రితం వరకు గ్రామంలోని మంచినీటి అవసరాలకు వినియోగించేవారు. కాల క్రమేణ మంచినీటి పంపిణీ పథకానికి చెరువు నీటికి బదులు బోరుల ద్వారా భూగర్భ జలాలను సరఫరా చేయటం ప్రారంభించారు. దీంతో ఈ చెరువును గ్రామంలోని పశువులకు వినియోగించేవారు. అనంతరం చేపల వేలం ద్వారా పంచాయతీకి ఆదాయం తెచ్చే చెరువుగా మారింది. రెండేళ్ల క్రితం



కోతతో నేలకొరిగేలా ఉన్న వడలి చెరువు గట్టున కొబ్బరి చెట్లు

ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించడంతో ఈ చెరువును పూర్తిగా వదిలేశారు. చెత్తా చెదారాలు చేరడంతో మురికి కూపంగా మారింది. చెరువు చుట్టూ గట్టు సైతం కోతకు గురి కావడంతో గట్టుపై కొబ్బరి చెట్లు నేలకొరగటానికి సిద్ధంగా ఉన్నాయి. చుట్టూ ఉన్న రేవులు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. చెరువు నీరు దుర్వాసన వెదజల్లటంతో పరిసర ప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చెరువుకు మరమ్మతులు చేసి ప్రక్షాళన చేపట్టాలంటూ కోరుతున్నారు.

వాకర్స్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి

చెరువును సుందరంగా తీర్చిదిద్ది చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించి, పచ్చదనం నిండేలా మొక్కలు నాటి జలకాలుష్య నివారణకు చర్యలు తీసుకొంటే గ్రామం మధ్యలో సుందరమైన పార్కు తయారవుతుందని పలువురు సూచిస్తున్నారు. అధికారులు స్పందించి చెరువుకు మరమ్మతులు చేపట్టి వాకర్స్‌కు అనుగుణంగా ట్రాక్ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

ఉపాధి హామీ అవినీతిపై విచారణ చేయాలి



వెలగలేరులో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ కవురు శ్రీనివాస్

పెనుగొండ : జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వెలగలేరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు పనిలేని సమయంలో పని కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తే, నేడు అవినీతి మయంగా మారిందని ఆరోపించారు. సీసీ రోడ్ల నిర్మాణంలో హాజరు వేసేటపుడు కాంట్రాక్టర్లు ఉపాధి హామీ సిబ్బంది కుమ్మక్కవుతున్నారని విమర్శించారు. ఇటీవల ఆచంట మండలం కొడమంచిలి పంచాయతీలో ఖాళీ ఏర్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఎవరికీ తెలియనివ్వకుండా అర్హతలేని వారికి కట్టబెట్టాలని అధికారులు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. న్యాయబద్ధంగా అర్హత కలిగిన వారితో పోస్టు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆచంట మండల పరిషత్ ప్రతిపక్ష నాయకుడు సుంకర సీతారాం మాట్లాడుతూ అవినీతికి అడ్డాగా ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మార్చేసిందని ఆరోపించారు. పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు ఉన్నమట్ల మునిబాబు, మండల అధ్యక్షుడు బుర్రా రవికుమార్, చెల్లా సుభాకర్, చిల్లా సురేష్ పాల్గొన్నారు.

నేడు మధుమేహ వైద్య శిబిరం

ఆచంట : మండల మానవత ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు మండల మానవత అధ్యక్షుడు నంబూరి అంజిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యశిబిరంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు విజయవాడకు చెందిన వీజీఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు సేవలు అందిస్తారని తెలిపారు. ఆచంటతోపాటు పరిసర గ్రామాలకు చెందిన షుగర్ వ్యాధిగ్రస్తులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలి



కొడమంచిలిలో మదర్ థెరిస్సా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆచంట : కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆసుపత్రులు నిర్మించి పలు సేవా కార్యక్రమాలు చేసిన మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేయాలని అంబేడ్కర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర సీతారామరాజు కోరారు. కొడమంచిలి బండివారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో థెరిస్సా జయంతి వేడుక శనివారం నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. థెరిస్సా సేవలను గ్రామ పెద్దలు కొనియాడారు. గ్రామ పెద్దలు ముగ్గ నరసింహమూర్తి, ముగ్గ రాముడు, ఎస్ఎంసీ చైర్మన్ ముగ్గ సింహాద్రి, ఉపాధ్యాయుడు వేదాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హెల్పింగ్ అసోసియేషన్ దంత వైద్య శిబిరం

పెనుమంట్ర : మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్టేరులో శనివారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. తణుకుకు చెందిన నక్షత్ర డెంటల్ హాస్పిటల్ వైద్యులు 250 మందికి దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు సాకా రాజు, ఉపాధ్యక్షుడు నక్కా నరేష్‌కుమార్ బాబూరావు, దళిత ఉద్యోగ సంఘాల నాయకులు బొడ్డు విక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



ఆచంట
కల్యాణచక్రవర్తి : జయజానకి నాయక
పెనుగొండ
మినర్వా : నేనే రాజు నేనే మంత్రి
వల్లూరు
విజయకృష్ణ : వివేకం, ఆనందోబ్రహ్మ
పాలకొల్లు
గీతా అన్నపూర్ణ : నేనే రాజు నేనే మంత్రి
మారుతి : లై
దాసరి మినీ : దువ్వాడ జగన్నాథం
శ్రీనివాస డీలక్స్ : జయ జానకి నాయక
శ్రీనివాస మినీ : నిన్ను కోరి
శ్రీనివాస డీటీఎస్ : గ్రీన్‌కార్డు
రంజని : దర్శకుడు
తణుకు
శ్రీలక్ష్మి : జయ జానకి నాయక
మినీ లక్ష్మి : లై
నరేంద్ర : నేనేరాజు నేనే మంత్రి
మినీ నరేంద్ర : శమంతకమణి
వెంకటేశ్వర : ఆనందో బ్రహ్మ
ప్రత్యూష : ఫిదా, దర్శకుడు
శ్రీ చిత్ర : అనబెల్

‘ప్లానింగ్ అండ్ ద పూర్’ గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో ‘లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)’ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. ‘బాంబే ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. ‘దీర్ఘదర్శి ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. **వాక్యం (ఎ):** రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. ‘ప్లానింగ్ అండ్ ద పూర్’ అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. ‘కిసాన్ క్రెడిట్ కార్డ్’ పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. ‘వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది’ అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.



అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:

7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo	b	o	o	t	i	e	s	i	g
bridge	b	a	h	u	v	a	q	n	o
forest	a	h	i	p	p	o	m	e	e
finger	s	t	e	k	c	i	r	c	l
dragon	m	e	f	i	n	g	e	r	c
bicycle	d	r	a	g	o	n	w	v	y
cricket	i	b	r	i	d	g	e	l	c
booties	z	m	d	s	a	n	w	s	i
	l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



శేషాచలం.. భక్తజన సాగరం

దేవరపల్లి :

ద్వారకాతిరుమల శేషాచల కొండపై కొలువైన చిన వెంకన్నను దర్శించేందుకు భక్తులు పోటెత్తారు. వినాయకచవితి వేడుకలు, వరుస సెలవులు రావడంతో శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాష్ట్రనలుమూలల నుంచి వచ్చిన భక్తులతో క్షేత్ర పరిసరాలు కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుంచి పలువురు పాదయాత్రగా శుక్రవారం రాత్రికి ఆలయానికి చేరుకున్నారు. వీరు వేకువజామున స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ కేశ ఖండనశాల, టికెట్, ప్రసాదం కౌంటర్ల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. దాదాపు 15 వేల మందికి పైగా స్వామిని దర్శించుకోగా, 5 వేల మంది వరకూ అన్నప్రసాదాన్ని స్వీకరించినట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు.

విరాళాల వెల్లువ

ద్వారకాతిరుమల చినవెంకన్న నిత్యాన్నదాన ట్రస్టుకు పలువురు దాతలు శనివారం రూ.6.50 లక్షలను విరాళంగా అందించారని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. కృష్ణాజిల్లా తిరువూరుకు చెందిన నాళ్ల వెంకట సత్యనారాయణరావు దంపతులు తమ కుమారుడు, కోడలు బాలాజీకృష్ణ, సాయిమౌనిక పేరున రూ. 1,01,116, పాలకొల్లు మండలం బల్లిపాడు సర్పంచ్ కలిదిండి రామసత్యనారాయణరాజు, హిమబిందు దంపతులు రూ.1,01,116, పాలకొల్లు మండలం కోవాడకు చెందిన దండు వీరావతమ్మ రూ.1,00,000, నూజివీడు మండలం సీతారామపురానికి చెందిన అవిర్నేని రాధాకృష్ణమూర్తి రూ. 1,00,116ను విరాళంగా అందజేశారు. పలువురు నిత్యాన్నదానానికి విరివిగా విరాళాలు ఇవ్వగా మొత్తం రూ. 6,50,000 ట్రస్టుకు జమైనట్టు ఈఓ తెలిపారు. దాతలకు విరాళం బాండ్‌లు అందించి ఈఓ అభినందించారు.



శ్రీవారి ఆలయ కేశఖండనశాల ప్రాంతంలో భక్తుల తాకిడి

చిన్నతిరుపతికి పోటెత్తిన భక్తులు



దాత సత్యనారాయణరావుకు విరాళం బాండ్ అందిస్తున్న ఈఓ త్రినాథరావు, దాత సత్యనారాయణరాజు కుటుంబం
దాత వీరావతమ్మ కుటుంబం, దాత రాధాకృష్ణమూర్తి కుటుంబం

సౌత్‌జోన్ పోటీలకు సర్వం సిద్ధం



భీమవరం కాస్మోక్లబ్‌లో ముస్తాబైన బ్యాడ్మింటన్ కోర్టు

భీమవరం: భీమవరంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో కాస్మో స్పోర్ట్స్ ట్రస్ట్ నేతృత్వంలో ఈనెల 27 నుంచి నాలుగు రోజులపాటు జరిగే 73వ సౌత్‌జోన్ ఇంటర్‌స్టేట్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు సర్వం సిద్ధమైంది. సీనియర్స్ విభాగంలో మెన్ సింగిల్స్, డబుల్స్, ఉమెన్ సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్, జూనియర్స్ విభాగంలో బాలురు సింగిల్స్, డబుల్స్, బాలికలు సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు రానున్నారు. నిర్వాహకులు బాడ్మింటన్ కోర్టులను అందంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు పోటీలను నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, ఎస్పీ ఎం.రవిప్రకాష్ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా జరిగే సభకు భీమ వరం, ఉండి ఎమ్మెల్యేలు రామాంజనేయులు, వెంకటశివరామరాజు తదితరులు హాజరుకానున్నారు.

అమ్మను మించిన దైవం లేదు

హైకోర్టు న్యాయమూర్తి బులుసు శివశంకరరావు



101 ఏళ్ల వృద్ధురాలు అంగర రాజ్యలక్ష్మిని సన్మానిస్తున్న జడ్జి శివశంకరరావు

నరసాపురం రూరల్: జగత్తులో మాతృమూర్తిని మించిన దైవం లేదని, అహర్నిసలూ మన కోసం శ్రమించి బంగారు భవిష్యత్తుకు మార్గంచూపే తల్లిని ఎన్నడూ మరువకూడదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బులుసు శివశంకరరావు అన్నారు. నరసాపురం విజయలక్ష్మి కల్యాణ మండపంలో శనివారం స్థానిక అంగర సోదరులు నిర్వహించిన వారి తల్లి అంగర రాజ్యలక్ష్మి 101వ జన్మదిన వేడుకలకు న్యాయమూర్తి శివశంకరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరో వక్త జటావల్లభుల జగన్నాథశర్మ ప్రవచించారు. అనంతరం వేదఆశీర్వచనాలతో అంగర రాజ్యలక్ష్మికి కుటుంబ సభ్యులు సువర్ణ పుష్పార్చన చేశారు. జస్టిస్ శివశంకరరావు చేసిన సుదీర్ఘ ఉపన్యాసం ఆకట్టుకుంది. హైకోర్టు న్యాయవాది ఎస్వీఆర్ సుబ్రహ్మణ్యం, అదనపు జిల్లా న్యాయమూర్తి, నరసింహారావు, సీనియర్ సివిల్ జడ్జి కేశవాచార్యులు, జూనియర్ సివిల్ జడ్జి కేశవాచార్యులు, జూనియర్ సివిల్ జడ్జి అరుణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి సూరిబాబు, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే జానకిరామ్, తాడిమేటి కృష్ణవేణి, చక్రావధానుల రెడ్డప్ప ధవేజీ పాల్గొన్నారు.

బీజేపీ అనుబంధ కమిటీల నియామకం

భీమవరం : భారతీయ జనతా పార్టీని జిల్లాలో మరింత పటిష్టం చేయడంలో భాగంగా అనుబంధ కమిటీలను నియమిస్తున్నామని పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. భీమవరంలో శనివారం బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా కమిటీ నియామకం సందర్భంగా ఎంపీ గోకరాజు గంగరాజు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే పార్టీ మైనార్టీ మోర్చ కార్యవర్గ నియామకం చేపట్టనున్నట్టు చెప్పారు. పార్టీ ఓబీసీ మోర్చ ప్రధాన, కార్యదర్శులుగా కడియం సూరిబాబు (ఉండి), అగ్రహారపు వెంకటేశ్వరరావు (ఏలూరు), ఉపాధ్యక్షులుగా పిక్క నాగేంద్ర (కొవ్వూరు), దొంగ వీరబ్రహ్మం (ఆచంట), లచ్చిరెడ్డి వెంకట్ (భీమవరం), బంగిపేట దేవి (పోలవరం), శ్రీరాప పెద్దిరాజు (దెందులూరు), ఎం.దిలీప్‌నాగభాస్కర్ (నరసాపురం), కార్యదర్శులుగా తిరుమాని వెంకటేశ్వరరావు (భీమవరం), జి.నాగవెంకట సత్యనారాయణ (ఆచంట), ఎన్వీ సత్యనారాయణ (ఉంగుటూరు), రామగాని భాస్కరసత్యనారాయణ (తాడేపల్లిగూడెం), మార్త సత్యనారాయణ (నిడదవోలు), గుర్రం సీతారాముడు (చింతలపూడి), రాష్ట్ర కమిటీ సభ్యులుగా మోడేపల్లి నాగు (కొయ్యలగూడెం), మోకా సత్యనారాయణ (మొగల్తూరు), వంగర గురుప్రకాష్ (ఏలూరు), మరో 15 మంది కార్యవర్గ సభ్యులను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాకా సత్యనారాయణ, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోమటి రవికుమార్, నియోజకవర్గ కన్వీనర్ అల్లూరి సాయిదుర్గరాజు, బూసి బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఓబీసీ మోర్చ కమిటీ నియామక పత్రాలు అందజేస్తున్న శ్రీనివాసవర్మ

పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసవర్మ

ప్రకృతి గీసిన పెయింటింగ్



జంగారెడ్డిగూడెం : రోజూ చూస్తున్న ప్రకృతే అయినా తనలో ఏదో తెలియని కొత్త అందం. సంధ్యా సమయంలో జలాశయాలకు గుడ్‌నైట్ చెబుతూ సెలవు తీసుకునే సూర్యుడు. వెళ్తూవెళ్తూ తన కిరణాలను కుంచెగా మలచి గీసిన అద్భుతమైన పెయింటింగ్ ఇది. శనివారం సాయంత్రం మండలంలోని జంగారెడ్డిగూడెం కొంగువారిగూడెం ఎర్రకాలువ జలాశయం వద్ద ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఆహ్లాదాన్ని పొందేందుకు సాయంత్రం వేళ ఇక్కడకు వచ్చిన పర్యాటకులను ఈ దృశ్యం కనువిందు చేసింది.

పశ్చిమగోదావరి | ఆదివారం |
ఆగస్టు | 27 | 2017
సాక్షి

గణేష్ జోష్



జిల్లాలో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చతుర్థిని శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య కూడళ్ల వద్ద గణేశుడి విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈసారి భక్తులు మట్టి ప్రతిమలపై ఎక్కువ మక్కువ చూపారు.


సిద్ధాంతంలో నవధాన్యాలతో..


చాగల్లులో వర్తక సంఘం ఆధ్వర్యంలో..


దేవరపల్లిలో 54 కిలోల లడ్డూ ప్రసాదం


నరసాపురంలోని రుస్తుంబాదలో..


తీపర్రులో సరస్వతీ అలంకారంలో..


చాగల్లు తెలగ సంఘం ఆధ్వర్యంలో..


భీమవరంలో విద్యాగణపతిగా..


తాడేపల్లిగూడెంలో ..

మనోహరా.. వందనం

'సాక్షి', శుభమ్ గ్రాండ్ షోరూమ్ సంయుక్తంగా నిర్వహించిన 'మట్టి మేలు తలపెట్టవోయ్' లక్కీడిప్ కార్యక్రమానికి పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి మట్టి ప్రతిమలతో పెద్ద సంఖ్యలో సెల్ఫీలు దిగి పంపించారు. వచ్చిన వాటిలో కొన్ని..


రాచూరి పూజిత, చింతలపూడి


ఆర్.శ్రావణి, భీమడోలు


కె.ఉమాదేవి, సమిశ్రగూడెం


కె.సింధు, జంగారెడ్డిగూడెం


పి.సంతోష్‌కుమార్, ఏలూరు


ఎ.శివకిరణ్, ఏలూరు


పి.సుబ్రహ్మణ్యం, భీమవరం


సూర్యహరిప్రసాద్, ఆచంట




ఆర్.బాలరాఘవేంద్ర , తణుకు



బిహెచ్ లలిత మహాలక్ష్మి, భీమవరం


వై.సందీప్‌తేజ, ఉండి


వంశీ, భీమవరం


టి.షాలినిదేవి, పాలకొల్లు


చైతన్య, ద్వారకాతిరుమల


కేఎన్‌వీకే పృథ్వి, ఉండి


ఎం.శ్రావ్య, భీమవరం


ఎస్.నిఖిల్, దొండపాడు,ఏలూరు


ఎం.శ్రీనివాస్, తణుకు


ఎం.కృష్ణకుమారి, ఇరగవరం


ఎం.చిరంజీవి, యర్నగూడెం


ఎన్.కృష్ణమూర్తి, కాళ్ల